# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23, నవంబర్ 2025 | 16 పేజీలు





# గ్రామాలపై గ్రానైట్.. గుదిబండలు

తాయిలాల కోసం సైలెంట్ అయిన నేతలు!!

చెక్ పోస్టులు ఎత్తేశారు





2 లో..

గ్రానైట్ మాఫియా పుణ్యమా అని కరీంనగర్ జిల్లా గ్రానైట్ బాధిత గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొండలను పిండి,పిప్పి చేసే వ్యాపారంతో పీల్చే గాలి,త్రాగే నీరు, పంటలు పండించే నేల కాలుష్య కోరల్లో చిక్కుకుంటుంది.ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి,జిల్లాలోని నాయకులకు, అధికారులకు అదికంగా ఆదాయాన్ని ఇచ్చే గ్రానైట్ కు అనధికారికంగా తలుపులు తెరిచినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి..వ్యాపారులు ఫీజు ఎగవేసేందుకు,వ్యాపారాన్ని కాస్తా పక్కా రాష్ట్రాల వ్యాపారుల చేతుల్లో పెడితే వాళ్ల దగ్గర అందినకాడికి దండుకోవడానికి ప్రభుత్వ పెద్దలు పరోక్షంగా సహకరిస్తున్న వైనంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం....

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:

**పల్లెల్లో బీడు భూములు:**
ఒకప్పుడు మానేరు తీరాన్ని అనుకొని ఉన్న పచ్చని పల్లెలు గ్రానైట్ పుణ్యమా అని బీడు భూములుగా మారాయి.మూడు పంటలు పండి పిల్లల చదువులు,పెళ్ళిళ్ళు అంటూ కళకళలాడిన పల్లెలు నేడు దుమ్ము ధూళితో కళావిహీనంగా మారుతున్నాయి.బండరాళ్ల ముక్కలతో,వాటిని తొలిచిన దుమ్ముతో,కటింగ్ పేరిట వాడుతున్న నీటితో పంటలు లేక అదే క్వారీలలో కూలీలుగా మారే పరిస్థితి తయారైంది.గ్రానైట్ బండలు గుదిబండలుగా మారి రైతులను కూలీలను చేసిన వ్యాపారంపై చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులు,అధికారులు మీనమేషాలు లెక్కించడం వెనక కాసుల కహాని ఉందన్నది జగమెరిగిన సత్యం అనే విమర్శలు లేకపోలేదు.



2 లో..

# 30 ఏళ్ల అజ్ఞాతానికి.. తెర

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త


కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులు కకావికలం అయ్యారు. ఇప్పటికే హిడ్మా వంటి నేతలు పోలీసులు ఎదురు కాల్పుల్లో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు కేంద్రంతో పాటు భద్రతా బలగాల ఉచ్చులో చచ్చే కంటే లొంగిపోవడమే మేలనే సంచలనిర్ణయానికి మావోయిస్టులు వచ్చారు.అడవుల్లో పోరాడేకంటే.. పోలీసులకు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసి ప్రత్యక్షంగా ప్రజాక్షేత్రం లో నిలబడతామని అంటున్నారు. పెరిగిన టెక్నాలజీ వల్ల మావోయిస్టుల అనుపానులు పట్టుకోవడం కష్టమని చెబుతున్నారు. ఈ క్రమంలో 37 మంది మావోయిస్టులు శనివారం తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయినారు. వీరిలో మావోయిస్టు అగ్రనేతలు ఆజాద్ అలియాస్ గోపన్న అలియాస్ కొయ్యడ సాంబయ్య ఉన్నాడు.

డిజిపి ఎదుట లొంగిపోయిన ఆజాద్ అలియాస్ కొయ్యడ సాంబయ్య

ఆజాద్ పై 20 లక్షల రివార్డు

గతంలో జనజీవన స్రవంతిలో కలిసిన కొయ్యడ సాంబయ్య భార్య సుజాత

లొంగు"బాట"లో బడే దామోదర్..?




2 లో..

# గ్రామాల్లో రాజకీయ వేడి

కొనరావుపేట ప్రభాతవార్త : గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ పార్టీలు స్థానిక ఎన్నికల్లో పై చేయి సాధించే దిశగా దృష్టి సారిస్తున్నాయి. ప్రధానంగా అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎలాగైనా నెగ్గాలనే ఆలోచనలో దృష్టి కేంద్రీకరించాయి. ఇప్పటికే అభ్యర్థులు ఎంపిక కసరత్తు ప్రారంభించాయి. మొన్నటి వరకు 12!! బీసీ రిజర్వేషన్ పై స్పష్టత లేదని ఎన్నికలు వాయిదా పడతాయని ఆయా పార్టీల నాయకత్వం భావించింది. పంచాయతీరాజ్ చట్టం ప్రకారమే ఎన్నికలకు పోవచ్చనే అభిప్రాయంతోనే ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

తారుమారైన నాయకుల జాతకాలు

ఆశావాహుల ఆరాటాలు షురూ

హీటెక్కుతున్న పల్లె రాజకీయం

# గ్రామాలపై గ్రానైట్ గుదిబండలు

### (మొదటి పేజీ తరువాయి..)

**ప్రభుత్వానికి వద్దు.. ప్రజాప్రతినిధులకు ముద్దు:**

వేల కోట్ల వ్యాపారం చేసి కోట్లు గడించిన వ్యాపారులకు కనీస పన్ను చెల్లించి వనరులను తరలించాల్సి ఉంటుందన్న ఆలోచన చేయకపోవడం వెనక అవినీతి అనకొండల అండదండలే నని ప్రజలు చర్చించుకుంటున్నారు.. వ్యాపారం చేస్తూ అందినకాడికి దోచుకునే గ్రానైట్,మైనింగ్ వ్యాపారులు, పెద్దలకు అమ్యామ్యాలు ముడితే వారిజోలికి రారని ముందే పసిగట్టారు.అవసరం ఉన్నన్ని రోజులు మామూళ్ళు ఇచ్చి తర్వాత వాళ్లను కూడా గ్రానైట్ దందలోకి దింపి తెలివిగా వ్యవహరించినట్లు సమాచారం.అన్ని పార్టీల రాజకీయ నేతలకు ప్రత్యక్షంగా,పరోక్షంగా గ్రానైట్ వ్యాపారాలు చేస్తూ అక్రమాలకు తెర లేపారనే ఆరోపణలు లేకపోలేదు.ఒకప్పుడు వనరులు దోచుకుంటున్నారని అడ్డుకునే ప్రజాసంఘాలు, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ చేస్తున్నారని పోరాడే పార్టీలు కూడా నేడు కానరావడం లేదు.అడ్డు అదుపు లేకపోవడంతో గ్రానైట్ మాఫియా అక్రమాలను ప్రశ్నించేవారు కరువయ్యారు.ప్రభుత్వ పన్నులు ఎగవేస్తూ ప్రజాప్రతినిధుల జేబులు నింపుతుండటంతో, ప్రభుత్వ ఖజానాకు చిల్లిగవ్వ కూడా రాబడి లేకుండా పోయిందనే వార్తలు వినిపిస్తున్నాయి.

**కానరాని తనిఖీలు:**

ఒకప్పుడు జిల్లా వనరులు కాపాడుకోవడానికి,ప్రతి 20కిలోమీటర్ లకు ఒక చెక్ పోస్ట్ ఉండేది.రైతులు పండించే పంటలు తరలించిన చెక్ పోస్ట్ లో తనిఖీలు చేసిన తర్వాతే వాహనాలను వదిలి పెట్టేవారు.కానీ ఇప్పుడు కళ్లెదుటే కోట్లాది రూపాయల విలువ చేసే వనరులు తరలిపోతున్న కనీసం పట్టించుకునేవారు కరువయ్యారు.గ్రానైట్ మాఫియా రవాణ శాఖ అధికారులను తమ చెప్పుచేతల్లో పెట్టుకుని అడిగినంత మామూళ్ళు ఇచ్చి వనరులను దేశాలు దాటిస్తున్నారు.

**ఎటువంటి సెఫ్టీ లేకుండా గ్రానైట్ బ్లాకుల రవాణా:**

ఎటువంటి సెఫ్టీ లేకుండా గ్రానైట్ బ్లాకులు వ్యాపారులు తరలిస్తున్నారు...గురువారం రాత్రి కరీంనగర్ నుంచి రామగుండం బైపాస్ వెళ్ళే దారిలో బొమ్మకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్గ్రానైట్ బండ ఓవర లోడ్ కారణంగా రోడ్డు మీద పడిపోయి అక్కడ బ్రిడ్జి సైడ్ భాగం డ్యామేజ్ అయినట్లు సమాచారం..ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది...ఒకవేళ ఎటువంటి సెఫ్టీ నిబంధనలు పాటించకుండా గ్రానైట్ బ్లాకులు రవాణా చేస్తున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.. అసలు నిబంధనలు అమలు చెయ్యడం అనే విషయాన్నే సంబంధిత అధికారులు పక్కకు పెట్టినట్లు స్పష్టం అవుతుంది..

గతంలో ఈడీ,విజిలెన్స్,ఇతర అధికారులు కరీంనగర్ జిల్లాలో గ్రానైట్ వ్యాపారులు అక్రమాలకు పాల్పడినట్లు,పన్నులు ఎగవేసినట్లు గుర్తించిన ఇప్పటివరకు చర్యలు తీసుకోకుండా ఇంకా దర్యాప్తు ప్రాథమిక దశలోనే ఉందని చెప్పడటం అనేక అనుమానాలకు తావిస్తుంది...సామాన్యులు, చిన్న చితక వ్యాపారం చేసుకునే వాళ్లు పన్నులు చెల్లించకపోతే ముక్కుపిండి మరి వసూలు చేసిన సందర్భాలు లేకపోలేదు..అంతదాకా ఎందుకు తక్కువ మొత్తంలో దాదాపు వేలలో ఉన్న కరెంట్ బిల్లు ఒక నెల కట్టకపోతే,రెండవ నెలలో కరెంట్ సరఫరా నిలిపివేసిన ఘటనలు కోకొల్లలు..మరి ఏండ్లు గడుస్తున్నప్పటికీ పన్నులు చెల్లించకపోయిన,అక్రమాలకు తెరలేపిన గ్రానైట్ మాఫియాపై,జిల్లా గనులు,భూగర్భ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యరహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు..

పలుమార్లు సమాచారం కోసం వార్త ప్రతినిధులు కార్యాలయానికి 12వెళ్ళిన అక్కడ అధికారులు అందుబాటులో ఉండకపోవడం,ఫోన్ లకు స్పందించకపోవడం,నెలల తరబడి సమాచారం ఇవ్వకుండా దాటవేస్తున్న ఘనత జిల్లా గనులు,భూగర్భ శాఖ అధికారులకే దక్కుతుందని చెప్పుకోవచ్చు...కనీస పన్నులు,సీనరేజీ,ఓవర్ లోడ్ ఇవేమీ గ్రానైట్ మాఫియాకు అడ్డులేకుండా పోవడంతో వ్యాపారంలో అందినకాడికి దోచుకొని,ప్రస్తుతం ఉత్తర భారత వ్యాపారుల చేతుల్లో గ్రానైట్ వ్యాపారాన్ని పెట్టారనే చర్చ జిల్లాలో కొనసాగుతుంది.సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అన్నట్టుగా గతంలో గ్రానైట్ వ్యాపారం పేరిట కోట్లు దిగమింగి ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా మరొకరికి అప్పగించినా.. సంబంధిత అధికారులు కిమ్మనకుండా ఉండటం వెనక అంతరార్థం ఏమై ఉంటుందో మరి..

# 30 ఏళ్ల అజ్ఞాత వాసానికి తెర

### (మొదటి పేజీ తరువాయి..)

**మావోయిస్టు పార్టీకి చెప్పే సరెండర్ అయ్యాము. మీడియా సమావేశంలో ఆజాద్.**

మావోయిస్టు పార్టీకి చెప్పే తాను సరెండర్ అయ్యానని ఆజాద్ తెలిపారు.శనివారం డీజీపీ ఎదుట లొంగిపోయిన 32 మంది మావోయిస్టులతో పాటు ఆజాద్ లొంగిపోయాడు. ఈ సందర్భంగా డీజీపీ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎవరు అనేది తమకు తెలియదని, ఆ సమాచారం అందలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర కమిటీకి ప్రస్తుతం ఇన్‌చార్జిగా దామోదర్ వ్యవహరిస్తున్నారని, కమిటీలో వెంకన్న కీలకంగా ఉన్నారని, వీరు కూడా ఆలోచించి జనజీవన స్రవంతిలో కలవాలని ఆజాద్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ పిలుపు మేరకే తాము సరెండర్ అవుతున్నామన్నారు.

**మూడు దశాబ్దాల అజ్ఞాతవాసనికి తెర**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంకు చెందిన ఆజాద్ 1995లోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. రాష్ట్రకమిటీ సభ్యుడిగా ఉంటూనే భద్రాద్రి కొత్తగూడెంఅల్లూరి సీతారామరాజు(బీకేఏఎస్ఆర్) డివిజినల్ కమిటీకి కార్యదర్శిగా పనిచేశారు. రాష్ట్రకమిటీ కార్యదర్శి హరిభూషణ్ మృతి తర్వాత ఆ హోదా కోసం ఆజాద్, మరో రాష్ట్రకమిటీ సభ్యుడు బడే చొక్కారావు ఆలియాస్ దామోదర్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. దీంతో అప్పట్లో చంద్రన్న నేతృత్వంలోనే తెలంగాణ కమిటీని కొనసాగించారు. ఆజాద్పై రూ. 20 లక్షల రివార్డుంది.

**మరోవైపు మావోయిస్టు తెలంగాణ రాష్ట్రకమిటీకి చెందిన ఇంకో కీలక అగ్రనేత సైతం వీరితో కలిసి లొంగిపోనున్నట్లు సమాచారం**

మావోయిస్టు పార్టీకి సంబంధించి మరో భారీ లొంగుబాటుకి చర్చలు జరుగుతున్నట్టు మీడియాలో చర్చ జరుగుతుంది.తెలంగాణ రాష్ట్రకమిటీ సభ్యుడు కొయ్యడ సాంబయ్య ఎలియాస్ ఆజాద్ నేతృత్వంలో భారీగా క్యాడర్ లొంగిపోయిన క్రమంలో మరో భారీ లొంగుబాటు ఊహాగానాలు నిజం అవుతాయని సమాచారం.తెలంగాణ రాష్ట్ర కమిటీకి ప్రస్తుతం ఇన్‌చార్జిగా ఉన్న బడే దామోదర్, అదే కమిటీలో కీలకంగా ఉన్న వెంకన్న కూడా లొంగిపోనున్నట్లు సమాచారం.ఇటీవలే దామోదర్ ను రాష్ట్రకమిటీ కార్యదర్శిగా నియమించారు.విశ్వసనీయ సమాచారం ప్రకారం... బడే దామోదర్ ఇప్పటికే కొందరి మధ్యవర్తిత్వంతో ఓ రాజకీయ నేతను సంప్రదించారని, వీరితోపాటు 30 మంది వరకు డివిజనల్, ఏరియా కమిటీల సభ్యులు లొంగిపోయేందుకు కార్యాచరణ చేస్తున్నట్లు తెలుస్తోంది.అతి త్వరలో వీరి లొంగుబాటును అధికారికంగా ప్రకటించే అవకాశం కనిపిస్తోంది.

# కొత్త వైన్ షాపులకు లైసెన్సులు జారీ .. ఈసారైనా బెల్ట్ షాపులపై నియంత్రణ ఉంటుందా

మంథని, ప్రభాతవార్త:



కొత్త వైన్ షాపుల లైసెన్సులను ఎక్సైజ్ అధికారులు జారీ చేస్తున్నట్లు డిసెంబర్ 1నుండి కొత్త షాపులు ద్వారా మద్యం విక్రయాలు జరగనున్నాయి. ఈసారైనా ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపుల పైన ఉక్కు పాదం మోపుతారా ఉదాసీనేత చూపుతారో తెలియడం లేదు. గ్రామాల్లో మంచినీళ్లు దొరకకున్న ఎనీ టైం మందు దొరికే విధంగా బెల్టు షాపులు 24 గంటలు తెరిచే ఉంటున్నాయి. అదనపు రేట్లతో మద్యం ప్రియుల జేబుల ను గుల్ల చేస్తున్నాయి. అడపా దడపా దాడులు చేస్తూ అధికారులు తమ టార్గెట్ కోసం కేసులు తప్ప అదుపు చేసే పరిస్థితి లేకుండా పోయింది. కొత్త అబ్కారీ పాలసీ లోనైనా మార్పులు తీసుకువచ్చి బెల్టు షాపు ల అక్రమాలకు పెట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారుఎక్సైజ్ అధికారులు వైన్ షాపు యజమానులకు టార్గెట్ పెట్టి స్టాక్ కొనుగోలు కోసం ఒత్తిడి చేయడంతో వైన్ షాప్ వాళ్లు బెల్ట్ షాపుల పైన ఆధారపడి విక్రయాలు సాగిస్తున్నారు. బెల్టు షాపులను నియంత్రించడంలో అబ్కారీ శాఖ పూర్తి స్థాయిలో పని చేయడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కాగా మంథని మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అనేక వార్డుల తో పాటు మంథని అబ్కారీ సర్కిల్ పరిధిలోని అనేక గ్రామాల్లో వందలాది బెల్టు షాపులు యథేచ్ఛగా నడుస్తూ ఎనీ టైం మద్యం ఏరులై పారుతుంది. అయితే అప్పుడప్పుడు పోలీస్ శాఖ, అబ్కారీ శాఖలు అడపా దడపా దాడులు చేస్తున్న, టార్గెట్ కోసం కేసులు చేస్తున్న పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు. ప్రతి రోజు వందలాది కాటన్ల మద్యం బెల్టు షాపుల్లోకి తరలిపోవడం ఇక్కడ రోజు జరిగే తంతుగా మారింది. డిసెంబర్ 1 నుండి కొత్త ఎక్సైజ్ పాలసీ లోనైనా బెల్ట్ షాపుల పైన నజర్ పెట్టి వాటిని నియంత్రణకు ఎక్సైజ్ పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# గ్రామాల్లో రాజకీయ వేడి

### (మొదటి పేజీ తరువాయి..)

**గ్రామాల్లో రాజకీయ వేడి..**

సమీకరణలుగ్రామపంచాయతీ ఎలక్షన్స్ పై మండలంలోని ప్రధాన పార్టీలు ముందు నుంచి దృష్టి సారించడంతో గ్రామాల్లో రాజకీయ వేడి రాజుకుంది కార్యకర్తలకు పదవులు కట్టబెట్టే ఎన్నికలు కావడంతో ఈ ఎన్నికలపై ఎక్కువ ప్రాధాన్యత చూపుతున్నారు. ఆయా రాజకీయ పార్టీలు నాయకులకు హామీలు సైతం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ సమయంలో అలకలు, బుజ్జగింపులు, వేరికలకు పెద్ద ఎత్తున అస్కారం ఉంటుంది. గత రెండు రోజుల క్రితం ప్రతిపక్ష పార్టీ అయినా బీఆర్ఎస్ మాజీ సర్పంచులు ఇప్పటికే పార్టీ కండువాలు మార్చారు.

**తారుమారైన నమ్మకాలు..**

జాతకాలు!గత కొంతకాలంగా ప్రజల్లో ఎంతో కొంత కలిసి మెలిసి మేమున్నాం.. అనే ధైర్యం కల్పిస్తూ ప్రజలకు కావలసిన తోడ్పాటును అందించారు కొందరు నాయకులు గ్రామాలలోని ప్రజలకు తలలో నీ నాలుకగా మెదులుతూ తాము ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజాప్రతినిధులుగా గెలిచి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఉన్న నాయకులకంతా 12 శాతం బీసీ రిజర్వేషన్ల సెగ మామూలుగా తగలలేదు. దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించడం లేదన్నట్లు కోనరావుపేట మండలంలో వివిధ రాజకీయ నాయకుల పరిస్థితి. మండలంలో 28 గ్రామ పంచాయతీలలోని సర్పంచ్ రిజర్వేషన్లు, ఊహించని విధంగా రిజర్వేషన్ రావడంతో బీసీ, ఓసీ నాయకులతోపాటు ఎస్సీ నాయకులకు కూడా గట్టి ఎదురుదెబ్బ తగిలిందని చెప్పవచ్చు. రిజర్వేషన్ నేపథ్యంలో నాయకుల అంచనాలు తారుమారై ఆశలు ఆడియాశలై ఆహర్నిశలు పార్టీ కోసం సొంత పనులను మానుకొని చేతిలోని డబ్బులను నీళ్ళలా ఖర్చు చేసి ప్రజల్లో తిరిగిన నాయకులు రిజర్వేషన్లు అనుకూలించకపోవడంతో నిరాశ చెందుతున్నారు.

# పసికందు విక్రయానికి యత్నం..

## 5 లక్షలకు బేరం

## తల్లితో సహా మధ్యవర్తుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త



పురిటి వాసన పోకముందే, కేవలం 7 రోజుల వయసున్న పసికందును విక్రయించడానికి యత్నించిన ముఠాను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పేదరికం, భర్త వదిలేసాడన్న కారణంతో కన్నతల్లే బిడ్డను అమ్మకానికి పెట్టడం, దానికి మధ్యవర్తులు సహకరించిన ఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.వైజాగ్ కు చెందిన శీలం సాయిశ్రీ (22) అనే మహిళకు భర్తతో విబేధాలు రావడంతో గర్భిణిగా ఉన్న ఆమెను హైదరాబాద్ కు చెందిన స్నేహితులు అభినవ్, హీనా ఆశ్రయం కల్పించారు. నవంబర్ 14న సాయిశ్రీ గాంధీ ఆసుపత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే, సాయిశ్రీ ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకున్న అభినవ్, హీనా.. బిడ్డను పోషించడం కష్టమని, ఎవరికైనా అమ్మితే డబ్బులు వస్తాయని ఆమెను నమ్మించారు. ఇందుకు సాయిశ్రీ ఒప్పుకోవడంతో, హీనా తనకు తెలిసిన పల్లవి, భవాని అనే మధ్యవర్తుల ద్వారా కరీంనగర్ లో బేరం కుదుర్చుకున్నారు.రూ. 5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్న ముఠా, నవంబర్ 20న కారులో అశోక్ అనే డ్రైవర్ తో కరీంనగర్ చేరుకున్నారు. స్థానిక పెళ్లిళ్ల బ్రోకర్ భవాని సూచన మేరకు నగరంలోని ఆర్య ఆసుపత్రి వద్దకు వెళ్లి బిడ్డను కొనుగోలుదారులకు చూపించారు. అయితే అక్కడ డబ్బుల విషయంలో గొడవ జరగడం, అనుమానాస్పదంగా వ్యవహరించడాన్ని గమనించిన ఓ ఆటో డ్రైవర్ వెంటనే ఖిడయల్ 100ఖికు సమాచారం అందించారు. పోలీసులు అప్రమత్తం కావడంతో భయపడిన ముఠా అక్కడి నుండి పరారయ్యేందుకు ప్రయత్నించింది. నిందితులను కిసాన్ నగర్ పెళ్లిళ్ల బ్రోకర్ భవాని ద్వారా రూ. 5 లక్షలు నగదు తీసుకుంటుండగా, కరీంనగర్ టూ టౌన్ పోలీసులు (ఖీ। జె. అరుణ్ బృందం) దాడి చేసి వారిని పట్టుకున్నారు.నిందితుల వద్ద నుండి పసికందును రక్షించి, విక్రయానికి తీసుకున్న నగదును (5 లక్షలను ), కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తల్లి సాయిశ్రీ, మధ్యవర్తులు హీనా, అభినవ్, భవాని, కారు డ్రైవర్ అశోక్ తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం


**- రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బుల జమ**

**- హుజురాబాద్ అభివృద్ధికి**

**కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడింది .. వి. ప్రణవ్ బాబు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తీర్పు తెలంగాణ పల్లెల్లో మరోసారి రాబోతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ యే విజయం సాధిస్తుందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. గతానికంటే భిన్నంగా ఈసారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని, దాంట్లో భాగంగా 18 ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికి ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని, వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని, దాంట్లో భాగంగానే శుక్రవారం సన్న వడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని, ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధర పై సబ్సిడీ కోసం 60 కోట్ల నిధులు, ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి పై చర్చకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సిద్ధమా అని ప్రణవ్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి దిగజారుడు మాటల వల్ల హుజురాబాద్ పరువు పోతుందని, కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర



పెట్టుకొని మాట్లాడాలని, నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఎలా అవుతుందని అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని, అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు. ఆయన పై ఉన్న కేసులు ఎలాంటివో ప్రజలందరికి తెలుసని అన్నారు. కేసుల విచారణ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని, పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని అన్నారు. బండి సంజయ్, ఈటల రాజేందర్ లు ఒకరిపై ఒకరు తిట్టుకోవడం కాదని, హుజురాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం అని, ప్రజా ఆశీర్వాదంతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలందరూ సమష్టిగా పని చేసి హుజురాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన షీలీడ్స్ మహిళా పోలీసుల శిక్షణ

**సీపీ గౌష్ ఆలం**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:




పోలీసు శాఖలో మహిళా ఉద్యోగులు కేవలం కార్యాలయ విధులకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించేలా కరీంనగర్ కమిషనరేట్ తీసుకున్న ఖిషీలీడ్స్ఖి కార్యక్రమం సత్ఫలితాలనిస్తోందని సిపి గౌష్ ఆలం పేర్కొన్నారు. కమిషనరేట్ కేంద్రంలో రెండు దశల్లో 102 మంది మహిళా కానిస్టేబుళ్లు, షీటీమ్స్ సభ్యులకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. "మనల్ని మనం రక్షి ంచుకునే స్థితిలో ఉన్నప్పుడే ప్రజలను సమర్థవంతంగా రక్షి ంచగలం" అని ఉద్ఘాటించారు. శారీరక, మానసిక దృఢత్వమే లక్ష ్యంగా ఈ శిక్షణను రూపొందించినట్లు ఆయన తెలిపారు. కేవలం



మాటల్లో కాకుండా చేతల్లో ఖిమేమున్నాంఖి అనే భరోసాను కల్పించేలా మహిళా బ్లూ కోల్ట్స్ సిద్ధమయ్యారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. శిక్షణలో భాగంగాఆత్మరక్షణతో పాటు ఆపదలో ఉన్న పౌరులను రక్షించే మెళకువలు. ధర్నాలు, ఆందోళనల సమయంలో మహిళా నిరసనకారులను మానవీయంగా, సమర్థవంతంగా అదుపు చేసే విధానాలు నేర్చుకోగలిగారు. విధి నిర్వహణలో ఒత్తిడిని జయించేందుకు ఖిస్ట్రెస్ మేనేజ్‌మెంట్ఖి, ఆరోగ్య పరీక్షలు, న్యూట్రిషన్ ఫుడ్ క్లాసెస్ , ఆర్థిక నిర్వహణ పై నిపుణులచే అవగాహన కల్పించారు. ఖివిజిబుల్ పోలీసింగ్ఖిలో భాగంగా మహిళా బ్లూ కోల్ట్స్ వీధుల్లో గస్తీ నిర్వహించడం వల్ల ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో భద్రతాభావం రెట్టింపు అవుతుందని సీపీ ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో విధుల్లోకి చేరారు. ఈ ముగింపు కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఏసీపీలు శ్రీనివాస్ జి, వేణుగోపాల్, మాధవి, కరాటే మాస్టర్ వసంత్ కుమార్, ఇతర ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీల హక్కుల సాధన కోసం నిరాహార దీక్ష

చందుర్తి ప్రభాతవార్త



బీసీ సమాజ హక్కుల సాధన కోసం చందుర్తి మండల కేంద్రంలో శనివారం బీసీ సంఘం ఆధ్వర్యంలో న్యాయ సాధన దీక్షను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూబీసీ లకు దక్కాల్సిన హక్కులు ఇప్పటికీ అర్థంతరంగా ఉందని విద్యలో.. ఉద్యోగంలో.. రాజకీయాల్లో.. మా వాటా మాకు రావాలి ఇది యాచిక కాదు.. మా రాజ్యాంగ హక్కు అని అన్నారు. కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి శాశ్వత రక్షణ కల్పించాలని, చట్టసభల్లో బీసీ లకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలని, విద్య, ఉపాధి, రాజకీయాల్లో జనాభాకు తగ్గట్టు మా న్యాయమైన వాటా తక్షణం కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీసీ లు దేశ నిర్మాణంలో పెద్ద వంతు ఉన్నా, అవకాశాల్లో మాత్రం చిన్న వంతు దక్కడం అన్యాయం. ఈ పరిస్థితి మారాలన్నారు. బీసీ సమాజం న్యాయం కోసం మా పోరాటం కొనసాగుతుందని, రాజ్యాంగ హక్కులు అమలు అయ్యే వరకు వెనక్కి తగ్గే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలోని మండలంలోని సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు

**వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్**

**డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన 24 మందికి జైలు శిక్ష..**

**63 మందికి జరిమానా**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి జైలు శిక్ష జరిమానాలు విధిస్తూ వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 87 మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 24 మందికి జైలు శిక్షలు, జరిమానాలు, 63 మందికి జరిమానాలు జడ్జ్ తీర్పు వెలువరించారని సిఐ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందుబాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు ఆధ్వర్యంలో శనివారం కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారుఈ సందర్భంగా సి.ఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## మనస్థాపానికి గురై యువకుని ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణానికి చెందిన ఓ యువకుడు మూడు సంవత్సరాల క్రితం తన అజాగ్రత్త వల్ల తన తండ్రి చనిపోయాడన్న మనస్థాపంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం సాంబారు అభిరామ్ (17) అనే యువ కుడు ప్రస్తుతం పిఆర్బిఎం కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. 2022లో తన తండ్రి అయిన అయ్యప్ప దీక్ష తీసుకునే కన్న ముందు గంగ స్నానం చేయడానికి మొగిలిపేట గంగ వద్దకు వారిద్దరూ వెళ్ళగా ప్రమాదవశాత్తు అట్టి గంగలో సాంబారు అభిరామ్ స్నానం చేస్తుండగా నీటిలో మునగగా అతని తండ్రి అయిన శ్యాంసుందర్ అభిరామ్ ను కాపాడి తర్వాత అతను నీటిలో మునిగి చనిపోయినాడు. దాంతో గత మూడు సంవత్సరాల నుండి సాంబార్ అభిరామ్ నా వల్లనే తన తండ్రి చనిపోయినాడని బాధపడుతుండేవాడు. శుక్రవారం రాత్రి అభిరామ్ తన కుటుంబ సభ్యులు సాంబారు శైలజ, సాంబారు సుశీల తో కలిసి భోజనం చేసుకొని పడుకున్నారని, శనివారం ఉదయం సాంబారు శైలజ లేచి చూచేసరికి వారు పడుకున్న రూమ్‌లో అభిరామ్ కనబడబోయే సరికి ఇంకో రూమ్ లోకి వెళ్దామని వెళ్ళగా గొల్లం వేసి ఉండగా అభిరామును ఎంతకు తీయమన్న తీయకపోయేసరికి అనుమానం వచ్చి అట్టి రూమ్ కు మరో సైడ్ ఉండే షెటర్ తీసి చూసేసరికి లోపల పాత బెడ్ షీట్ తో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని మామ పిల్లమరపు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## రైస్ మిల్లులో సివిల్ సప్లై టాస్క్ పోర్స్ తనిఖీలు

మానకొండూర్: ప్రభాతవార్త:

మండలంలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలోని వన్నారం రోడ్డులో ఉన్న ఓ రైస్ మిల్లులో శనివారం సాయంత్రం సివిల్ సప్లై టాస్క్ పోర్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. మిల్లు యజమాని గతంలో ప్రభుత్వం నుండి ధాన్యం తీసుకుని ప్రభుత్వానికి బాకీ పడ్డాడు. 18 ఏసికెలు సుమారు(రూ. 1.50 కోట్లు)విలువ గల సిఎంఆర్ ప్రభుత్వానికి ఇవ్వకపోవడంతో అధికారులు ధాన్యం నిలువలని తనిఖీలు చేశారు. తనిఖీలలో సుమారు 5 వేల క్వింటాళ్ల ధాన్యం తేడా వచ్చినట్లు సమాచారం. రైస్ మిల్లులో అధికారుల తనిఖీ కొనసాగుతుంది.

# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని కొండాపూర్ , మేడిపల్లి మండల పరిధిలోని 12 లక్షల 22 వేల విలువ గల 38 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పోరుమల్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ శివపంచయాతన హనుమాన్ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఉప ఎన్నికల్లో పోలైన ఓట్లలో 50 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వచ్చాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షలఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. మండలం కేంద్రంలో



నిర్మాణం పూర్తి చేసుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ది దారులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్లు లేక ఇబ్బందులు పడు తున్నామని నేడు ఇళ్ల పట్టాలు అందజేయడం పట్ల ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు. కొండాపూర్ గ్రామంలో పద్మశాలి కుల సంఘానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఇచ్చిన వినతి పత్రానికి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ కుమార్, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుందరపు జలేందర్ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, తహసీల్దార్ మునీందర్, డైరెక్టర్ బలగం రాజేష్, శ్రీనివాస్ రెడ్డి, రావు శ్రీనివాసరావు, జలేందర్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.




# గడి పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, పండ్లు, స్వీట్స్ పంపిణీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సారెస్పీ క్యాంప్ కల్లూరు రోడ్ లో చదివే విద్యార్థి కట్కం భువన్ వారి తల్లిదండ్రులు కట్కం ప్రసన్న రవికుమార్ దంపతుల వివాహ దినోత్సవ పురస్కరించుకొని విద్యార్థులకు పండ్లు, స్వీట్స్, నోట్ బుక్స్, పెన్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు, పూర్ణ చందర్, ధన లక్ష్మి, సుమలత, సరస్వతి, భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 560 సంస్థానాలను ఏకం చేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



560 సంస్థానాలను ఏకం చేసిన ఉక్కు మనిషి, భారత దేశ మొదటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు అన్నారు. వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా కోరుట్ల పట్టణంలోని మినీ స్టేడియంలో యూనిటీ మార్చ్ ఎక్ భారత్ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో అహింసాయుత శాసనోల్లంఘనలో రైతులను సంఘటిత పరచడం, స్వాతంత్రం తర్వాత 560 కి పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన చేసిన కీలక కృషికి ఆయన ప్రసిద్ధి చెందారని, దీని ఫలితంగా ఆయనకు "భారతదేశ ఉక్కు మనిషి" అనే మారుపేరు వచ్చిందన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, భారత పరిపాలనా సేవను స్థాపించడంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించా రన్నారు. అనంతరం జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, డా.చిట్నేని రఘు, కార్యక్రమ కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ, జిల్లా కార్యవర్గ సభ్యులుసుదవేని మహేశ్, గుగ్గిళ్ళ తుకారాం, దొనికెల నవీన్ మాజీ కౌన్సిలర్లు ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్, పెండం గణేష్, ఈ పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, ఉపాధ్యక్షులు కంఠం ఉదయ్, మ్యాకల గణేష్, కిసాన్ మోర్చా అధ్యక్షుల ఎల్లల నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు ఇందూరి సత్యం, ఇందూరి తిరుమల వాసు, పోతుగంటి శ్రీను, చిరుమల్ల ధనుంజయ, రాచమడుగు శ్రీనివాస్ రావు, చెట్ప ల్లి ఓం ప్రకాష్, జక్కుల ప్రవీణ్, వళ్ళోజి నగేష్, ఉప్పులూటీ రాఘవులు, రాధారపు సత్యనారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదిగే మహేష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయి, చందు గోనెల రాజశేఖర్, మరిపెల్లి నవీన్, గుండేటి సాయి, ధమ్మా సంతోష్ , ఎడమనపెల్లి సాయి, ఆదేపు ప్రణయ్, బీజేపీ, బీజేవైఎం, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన మహివర్షిణి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థి నల్లపు మహి వర్షిణి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి 69వ ఎస్జిఎఫ్ గేమ్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, ఆదివారం నుండి మూడు రోజుల పాటు యాదాద్రి భువనగిరి లో జరుగనున్న 69వ ఎస్జిఫ్ తెలంగాణ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన నుంది. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి మని వర్షినిని పాఠశాల ప్రధానో పాధ్యాయులు లక్ష్మీ నర్సయ్య, పీఈటి లక్ష్మణ్, ఉపాధ్యాయులు, వల్లంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సమత నవీన్ రెడ్డి, గ్రామ ప్రజలు అభినందించారు.

# పంట అవశేషాలు కాల్చకండి

**కథలాపూర్, ప్రభాతవార్త :** రైతులు తమ పంట పొలాల్లో వేసిన పంటలు పూర్తయ్యాక వాటి అవ శేషాలను కాల్చవద్దని వ్యవసాయ అధికారి యోగిత అన్నారు. మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలోని మ్యాకల రవికుమార్, ఏనుగుల రాజేశం, కమల్ల రాజేశం పొలంలో వరి కొయ్యలు కాల్చకుండా రోటా వేటర్ సహాయం తో నేలలో దున్నే ఆదర్శ వ్యవసాయ విధానాన్ని పరి శీలించారు. ఈ సంద ర్భంగా ఏవో యోగిత రైతుల తో మాట్లాడుతూ పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గుతుందని, భూమిలో ఉండేటటువంటి అన్ని రకాల సూక్ష్మ క్రిములు, వానపాములు లాంటి రైతు నేస్తం అయినటువంటి జీవులు దహించబడతాయన్నారు. ఈ చర్యలతో పంటలకు మేలు చేసేటటువంటి సూక్ష్మ జీవులు చనిపోతాయని, భూమిలో ఉండే పోషకాలు నిరుపయోగంగా మారుతాయన్నారు. రైతులు పంట అవశేషాలను కాల్చకుండా పంటను రోటోవేటర్ సహాయంతో చిన్న చిన్న ముక్కలుగా విచ్ఛిన్నం చేసి ఒక తడి నీరుపెట్టి కలియ దున్నడం వలన, వేస్ట్ డీకంపోజర్ లాంటివి వినియోగించి కలియదున్నినప్పుడు తొందరగా పంట అవశేషాలు కుళ్ళిపోయి. తర్వాత పంటకి కావలసినటువంటి పోషకాలు అన్ని అందు తాయన్నారు. దీని వలన రసాయనిక ఎరువుల వినియోగం చాలా వరకు తగ్గించుకోవచ్చని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**కథలాపూర్, ప్రభాతవార్త** : ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కథలా పూర్ మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలో రజక సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి



ఐలమ్మ విగ్రహాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం తాండ్రియాలా గ్రామంలో కథలాపూర్ మండల పరిధిలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు 40 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి చెక్కులను, 18 లక్షల 32 వేల విలువగల 52 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మొన్న జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీ గెలుపు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారనడానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్, ఏఎంసి చైర్మన్ పుండ్ర నారాయణ రెడ్డి, పిసిసి మెంబర్ తొట్ల అంజయ్య, కట్ట శంకర్, కిషన్ రెడ్డి, గంగారావు శేఖర్, పులి హరి ప్రసాద్, పోతు శేఖర్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# హై కోర్ట్ ఆదేశాలతో బాధ్యతలు

కథలాపూర్, ప్రభాతవార్త : హైకోర్టు ఆదేశాలతో భూషన్ రావు పేట సింగిల్ విండో పాలకవర్గం పదవీ కాలాన్ని పొడగించిన సందర్భంగా శనివారం భూషన్ రావు పేట పాక్స్ చైర్మన్ లోక బాపు రెడ్డి ఆధ్వర్యంలో పాక్స్ పాలక వర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు. పాక్స్ పాలక వర్గ సభ్యుల సమావేశం జరుగగా పలు సమస్యలపై చర్చించారు . ఈ కార్యక్రమంలో భూషన్ రావు పేట ప్యాక్స్ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మీ గంగారెడ్డి, డైరెక్టర్లు గుండారపు గంగాధర్, క్యాతం అనంతరెడ్డి,ఆకుల నర్సయ్య, పంచిత శంకర్,లోక రాజారెడ్డి, మార్గం శ్రీనివాస్,అంబటి రవి,తీపి రెడ్డి శ్రీకాంత్, తీపి రెడ్డి శేశి రెడ్డి,రాగూట్ల సాయమ్మ ప్యాక్స్ సీఈవో ఉషాకోల అరుణ్, పాక్స్ సిబ్బంది నక్క రవి రాగుట్ల విజయ్ సంజీవ్ భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.



# అసాధారణ చిత్రకళా ప్రతిభను చాటిన ట్రినిటీ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



యూత్ యునెటెడ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి డ్రాయింగ్ పోటీల్లో పెద్దపల్లిలోని ట్రినిటీ ద స్కూల్ ఆఫ్ లర్నింగ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. యూనివర్సిటీ ఆఫ్ సాల్ఫోర్డ్, యూకేకు చెందిన మాజీ ఉప సంచాలకులు, డీన్, స్టడీ ఇన్ మేనేజింగ్ డైరెక్టర్ వంటి గౌరవనీయ అతిథులు హాజరై, కార్యక్రమంలో ట్రినిటి విద్యార్థులు పి.మనివిశ్వన్ (4వ తరగతి), కె.సహస్ర (4వ తరగతి), ఏ.రుత్విక్ (7వ తరగతి) తమ అసాధారణ చిత్రకళా ప్రతిభ కనబరిచి, సర్టిఫికేట్లు, పతకాలు అందుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి అభినందించారు.

## ఉపాధి అవకాశాల పేరిట మోసం

నిందితుడి అరెస్ట్గల్ఫ్ పంపిస్తామని మోసం చేస్తే కఠిన చర్యలు

డిఎస్పి రఘు చందర్

నిందితుడు ఏపీలోని కాకినాడకు చెందిన ఎడ్విన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గల్ఫ్ దేశాల్లో ఉపాధి కల్పిస్తానని మోసం చేసిన ఓ మోసగాన్ని జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు. ఈ మేరకు శనివారం నాడు జగిత్యాల రురల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడకు చెందిన కెవిన్ ఎడ్విన్ దుబాయ్ లో ఉద్యోగం ఇప్పిస్తానని అమాయకులైన నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎడ్విన్ మాయ మాటలు నమ్మి జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలానికి చెందిన వ్యక్తి మోసపోయాడన్నారు. తాను మోసపోయానని పోలీసులకు ఫిర్యాదు చేయగా, జిల్లా పోలీసులు రంగంలోకి దిగి నిందితుడిని పట్టుకున్నట్లు వెల్లడించారు. అతని విచారించి నిందితుని బ్యాంకు అకౌంట్లు, క్రెడిట్, డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీస్ విచారణలో గతంలో ఎడ్విన్ కూడా కొందరి మాయగాల్ల చేతిలో మోసపోయినట్లు తెలిసిందన్నారు. తాను ఇదే తరహాలో మోసపోయి గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ అవకాశాల పేరిట గల్ఫ్ ఆశావాహులను మోసం చేస్తున్నట్లు డీఎస్పీ రఘు చందర్ పేర్కొన్నారు. సమావేశంలో రూరల్ సీఐ, ఎస్ ఐ లు, సివిల్ పోలీస్, ఇంటలిజెన్స్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## డిసిసి అధ్యక్షుడు నందయకు ఘనంగా సన్మానం

జిల్లా కేంద్రంలో టపాకాయలు పేల్చి సంబరాలు-



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన గాజంగి నందయ్యను శనివారం రాత్రి పలువురు కాంగ్రెస్ నాయకులు, పార్టీ అభిమానులు సన్మానించి సత్కరించారు. వారి నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పూల బొకే అందించి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ నందయ్య కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఈ నియామకాన్ని పురస్కరించుకుని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.

# కాకతీయలో హై స్కూల్లో ఎస్ఎల్సి

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని కాకతీయ హై స్కూల్ లో శనివారం ఏర్పాటు చేసిన ఎస్ఎల్సి(స్కూల్ లీడ్ కాన్ఫరెన్స్) కార్యక్రమంలో లో ఎల్.కేజీ.నుండి 5 క్లాస్ విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్ట్ లతో ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు.పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో నైపుణ్యం గుర్తించి విద్యార్థులు స్వతహాగా వివిధ రకాల ప్రాజెక్ట్ తయారు చేయడం జరిగింది అని తెలిపారు.ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు విద్యార్థులకు వివరణగా వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవికిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి,లీడ్ అకాడమిక్ అడ్వైజర్ అరుణ్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్దిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

మానకొండూర్, ప్రభాతవార్త:



మండలంలోని వెల్ది గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామంలోని ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ మాట్లాడుతూ ఇందిరాగాంధీ జన్మదిన సందర్భంగా రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సీఏ లు రామగిరి అరుణ, అనిత, మమత, మహిళ లు పాల్గొన్నారు.

## చెత్తను తగలబెట్టడం నేరం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



చెత్తను కాల్చడం వలన పర్యావరణం పై దుష్ప్రభావం పడుతుందని ప్రజల్లో అవగాహన కల్పించడానికి జిల్లా నేషనల్ గ్రీన్ క్రాప్స్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్తను తగలబెట్టడం నేరమని ఇందుకు ఐదు వేల రూపాయల జరిమానాతో పాటు బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ కోఆర్డినేటర్, తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గూళ్ళ అంజన్ కుమార్, నగర పాలక సంస్థ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ పాల్గొన్నారు

# వేములవాడలో ఆర్ఎస్ఎస్ జనజాగరణ అభియాన్ కార్యక్రమం ప్రారంభం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో ఆర్ ఎస్ ఎస్ జనజాగరణ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. పట్టణంలోని మార్కండేయ నగర్ కాలనీలో ఉన్న అంబా భవాని ఆలయంలో శనివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వయం సేవకులు ఇంటింటికీ వెళ్లి జనజాగరణ కార్యక్రమాన్ని చేపట్టారు.సంఘ్ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలు, సమాజ నిర్మాణంలో సంస్థ పోషిస్తున్న పాత్రను సేవకులు ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ కుటుంబ విలువలు, దేశభక్తి గురించి, సంఘ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విభాగ్ సహ కార్యవగ్ కోపల్ల రాజన్న, కోనం పుల్లరెడ్డి, బిజెపి నాయకులు రాపల్లి శ్రీధర్, కట్కం శ్రీనివాస్, కృష్ణ హరి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు గడప కిషోర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సదరం,యూడిఐడి క్యాంపుల నిర్వాహణ

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో ప్రతినెల సదరం/యూడిఐడి క్యాంపుల నిర్వాహణ గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్ నందు పారదర్శకముగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెల వారిగా జిల్లాలో 21 కేటగరీలకు సంబందించిన దివ్యాంగులకు ఆయా తేదిలలో సదరం/యూడిఐడి. క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 2025 నెలకు సంబందించి తేది.26 నవంబర్న శారీరక వికలాంగులకు, 28 నవంబర్న చెవిటి వారికి, 29 నవంబర్ కళ్ళు, దృష్టి లోపం గల వారికి క్యాంపులు నిర్వహించబడుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో కొత్తగా వికలత్వం సంబందించి మీ సివా నందు సదరం/ యూడిఐడి. నమోదు చేసుకున్న, రెన్యూవల్ గురించి నమోదు చేసుకున్న వారు, మీకు 'ఏ' తేదిన రమ్మని సమాచారము,ఫోన్ వచ్చిన వారు ఆయా తేదిలలో సదరం/యూ.డి.ఐ.డి క్యాంపునకు మీ వికలత్వమునకు సంబందించిన పూర్తి సమాచారంతో క్యాంపునకు హాజరు కావలని, క్యాంపునకు హాజరు అయిన తదుపరి సంబందిత ధృవీకరణ సర్టిఫికెట్ (యూడిఐడి)కార్డు మీ ఇంటి అడ్రస్ వివరములకు పోస్టు ద్వార వస్తుందని తెలిపారు. ఎవరైన మధ్యవర్తులు, హాస్పిటల్ సిబ్బంది, ఇతర సిబ్బంది, మిమ్ములను డబ్బులు, ఇతర ఏ విధముగ్గానైనా ప్రలోభాలకు గురి చేసి సర్టిఫికెట్ వచ్చేల చేస్తామని మిమ్ములను సంప్రదిస్తారో అట్టి వారి వివరాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం,జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పెద్దపల్లి రూమ్:నెంబర్.201 నందు వారి వివరాలు అందించగలరని, క్యాంపుకు వచ్చే దివ్యాంగులకు సంబంధం లేని వ్యక్తులు సదరం క్యాంపు ఆవరణలో పలుమార్లు కనిపించినచో ఆ వ్యక్తుల వివరాలు పోలీసు శాఖకు చర్య నిమిత్తం సమాచారం ఇవ్వబడుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని ఆ ప్రకటనలో తెలిపారు.

## జగిత్యాల డిసిసి అధ్యక్షునిగా గాజంగి నందయ్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షునిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజంగి నందయ్య నియమిస్తూ ఏ ఐ సి సి ప్రధాన కార్యదర్శి కె సి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని 30 జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో జగిత్యాల మండలం పొలాస గ్రామానికి చెందిన గాజంగి నందయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నియమాకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఏ ఐ సీ సీ ప్రధాన కార్యదర్శి అధికారికంగా విడుదల చేసిన ఒక ప్రకటన లో వెల్లడించారు. కాగా ప్రస్తుతం బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షునిగా ఉన్న నందయ్య జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామ సర్పంచ్ గా కూడా పని చేశారు. ఘాజింగి నందయ్య జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు నియామకమైన సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో నందయ్యకు పలువురు శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు, అలాగే జిల్లాలోని పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మిత్రులు అభినందనలు తెలిపారు.


# ముత్యంపేట్ నిజం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం వెంటనే తెరిపించాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** మూతపడ్డ ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం వెంటనే తెరిపించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మెట్పల్లి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలైనా హామీ ఇచ్చిన ప్రకారం షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ రైతులను మోసం చేస్తుందని మండిపడ్డారు. ఇక్కడి చెరుకు రైతులు వంద కిలోమీటర్ల దూరం లోని కామారెడ్డి గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ కి చెరకును తరలిస్తున్నారని, తద్వారా రవాణా భారం రైతు పైన పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీ తెరిపించే వరకు రవాణా భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా వరంగల్ రైతు డిక్లరేషన్ సమయంలో చెరుకు రైతులకు ఇచ్చిన హామీ మేరకు 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లో మూతపడ్డ దాదాపు 200 షుగర్ ఫ్యాక్టరీ లను తెరిపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వల్ల చేతకాకుంటే కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాసినట్లయితే మూతపడ్డ మూడు షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించే బాధ్యత బిజెపి తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ్ల రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాస్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనికెల నవీన్, పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్ , బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్య క్షుడు తుకారం గౌడ్ ఇల్లెందుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్య దర్శులు సుంకేటి విజయ్, పట్టణ కార్యదర్శి బొడ్ల ఆనంద్, ఎర్ర రాజేందర్, చెట్లపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు

మెట్‌పల్లి వార్త



# వందేమాతర గీతం స్ఫూర్తి తోనే స్వాతంత్ర్య పోరాటం

బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** స్వాతంత్ర పోరాటంలో వందేమాతర గీతం ఆలాపనతోనే ముందుకు సాగిందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు తెలిపారు. వందేమాతర గీతం 150 వసంతాల సందర్భంగా పట్టణంలోని విజ్ డమ్ పాఠశాలలో వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ వందేమాతర గీతాన్ని బంకిం చంద్ర చటర్జీ రచించారని ఆయన రచించిన గీతం తోనే స్వాతంత్ర పోరాట స్ఫూర్తి నింపిందన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శ్రీనివాసం, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనికేల నవీన్, బిజెపి పార్లమెంట్ కోకన్వీనర్ గుంటుక సదాసీవ్, బిజెపి జిల్లా కార్యదర్శి పీసు రాజేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేట విజయ్, పన్నాల రాఘవరెడ్డి, బోగ దత్తు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

మాడల్ స్కూల్ లో సరస్వతి విగ్రహావిష్కరణ.

జిల్లా ప్రధాన నాయమూర్తి రత్న పద్మావతి.





**మల్లాపూర్,ప్రభాతవార్త:** నేటి యువత ,తల్లిదండ్రులకే కాకుండా విద్యార్థులకు కూడా చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిట్టూరి రత్న పద్మావతి అన్నారు.మెట్ పల్లి మండల లీగల్ సర్వీసేస్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని..పాఠశాల ఆవరణలో మల్లాపూర్ కు చెందిన రుద్ర బుచ్చిరాజం స్మారకార్థం ఏర్పాటు చేసిన సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడతూ.. ఈనాటి కుమారులు, కుమార్తెలు వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లిదండ్రుల్ని పోషించడం చట్టపరమైన బాధ్యత అని అన్నారు. తప్పులు చేసాక చట్టం గూర్చి తెలియదని చెప్పడం బాధ్యత రాహిత్యం అని, ఈనాటి స్కూల్ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని అటు తల్లిదండ్రులకు, ఇటు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు.పాఠశాలలో చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహాన్ని ఆవిష్కరణ చేయడం మరచి పోలేని అనుభూతి అని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో మొదటి అదనపు న్యాయమూర్తి సుగాలి నారాయణ, సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, డియస్పి రాములు, జిల్లా విద్యా అధికారి రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్ , రిటైనార్ లాయర్ కాజీపేట స్రవంతి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సురేష్, సీఐ అనిల్ కుమార్, ఎస్సైలు రాజు, కిరణ్ కుమార్, అనిల్, ప్రిన్సిపాల్ మచ్చుకంటి భూమేశ్వర్, తహసీల్దార్ రమేష్ గౌడ్ , యంఈవో దామోదర్ రెడ్డి , విగ్రహ దాత రుద్ర రాం ప్రసాద్, లోక్ అదాలత్, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు వసూలు చేస్తే ఎదురుతిరగండి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.



# డబ్బులు అడిగితే ఎదురుతిరగండి

ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్.



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్లకు ఎవరైనా డబ్బులు అడిగితే రోకలిబండతో కొట్టండి అని కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం మండలానికి చెందిన 29 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోటలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేస్తున్నారని వరుస ఫిర్యాదులు వస్తున్నాయని ఆయన అన్నారు. ఎవరైనా డబ్బులు అడిగితే రోకలిబండతో కొట్టండి నేను జైలుకు వెళ్తానని ఎమ్మెల్యే సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎవరైనా డబ్బులు అడుగుతే నేరుగా నాకు కాల్ చేయవలసిందిగా లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో జాజాల జగన్ రావు, నేమూరి సత్యనారాయణ, సున్నం సత్యం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్లకు ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే.. డబ్బులు ఎందుకు ఇవ్వాలని నిలదీసి,ఎదురు తిరగాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ,మండలానికి చెందిన 63 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ కోటాలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ను ఎమ్మెల్యే సంజయ్ శనివారం లబ్ధిదారులకు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లకు కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారని వరుస ఫిర్యాదులు వస్తున్నాయని,ఎవరైనా డబ్బులు అడిగితే రోకలి బండతో కొట్టండి..నేనే జైలుకు వెళ్తా అని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని,డబ్బులు అడిగితే నేరుగా తనకు ఫోన్ చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్, బిఆర్ఎస్ నాయకులు నల్ల తిరుపతి రెడ్డి,బంగారుకాళ్ళ కిశోర్,వొజ్జెల శ్రీనివాస్,ఎల్ల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాల్గొండ లో జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు



**మల్లాపూర్,ప్రభాతవార్త:** మండలం వాల్గొండ గ్రామంలోని పురాతన శ్రీ రామ లింగేశ్వర ఆలయంలో జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. రత్న పద్మావతి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ అర్చకులు జిల్లా జడ్జికి పూర్ణకుంభం తో స్వాగతం పలికి గర్భగుడిలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి, ఆలయ చరిత్ర గూర్చి వివరించారు. అనంతరం శాలువా తో సన్మానం చేసి, ఆలయం యొక్క ప్రతిమని బహు కరించారు. ఈకార్య క్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి యస్. నారాయణ, మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జిలు నారం అరుణ్ కుమార్, కాసుల్ల పావని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి అయ్యప్ప అలయంలో అన్న ప్రసాదం కార్యక్రమం ప్రారంభం

**మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ శనివారం సమావేశం ఏర్పాటు చేసుకొని నేటి నుండి అన్నప్రసాద వితరణ కార్యక్రమంను ప్రారంభించనున్నట్లు అయ్యప్పస్వామి అలయ కమిటి పెర్కొన్నారు. 23 నవంబర్ 2025 నుండి07 జనవరి 2026 వరకు అయ్యప్ప స్వామి దీక్షపరులకు మధ్యహ్నాం 12 :30 నుండి 3 గంటల వరకు బిక్ష సౌకర్యం ఉంటుదని, ఇతర ప్రాంతాల నుండి వచ్చే అయ్యప్ప స్వామి దీక్ష పరులు అలయం లో బిక్ష కు వచ్చి ఇట్టి అవకాశంను వినియెగించుకోవలన్నారు.ఈ కార్యక్రమంలో అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, కార్యనిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్, ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి వుజ్జగిరి శ్రీనివాస్, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కమిటీ సభ్యులు అవుట్ల లక్ష్మణ్, పుల్ల చిన్నయ్య, అయ్యప్ప స్వామి దీక్ష పరులు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం ముఖ్యం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు , సిబ్బంది కుటుంబ సభ్యులకు మాక్సీ విజన్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ, సిబ్బందితో పాటు వైద్య పరీక్షలు చేపించుకున్నరు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని,పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని,ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలన్నారు.విధి నిర్వహణకై అంకితమైన పోలీసులతో పాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమన్ని.దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈశిబిరాలను పోలీసులు వారి



కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శరత్ మ్యాక్సీ విజన్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు .ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు మొగిలి ,శ్రీనివాస్ , రవి, నాగేశ్వరరావు, మధుకర్, ఆర్.ఐ లు మధుకర్, రమేష్,యాదగిరి, ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికుల నైపుణ్యం

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త




:సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులు తమ కష్టం, నైపుణ్యంతో తయారు చేసిన ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని మహిళలకు తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట అందించడం జరుగుతుందన్నారు . ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారని తెలిపారు . సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సిరిసిల్లలో 130 మ్యాక్స్ సొసైటీలు, 6000 మంది కార్మికులకు ఉపాధి లభించిందన్నారు . అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు అందించడం జరుగుతుందన్నారు . 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15 18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందన్నారు. రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని పేర్కొన్నారు . జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్ హెచ్ జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మహేందర్ రెడ్డి , గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్లు స్వరూపా , విజయ, సాబేర బేగం, రాణి, చైర్మెన్ రాములు నాయక్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.




# మహిళలకు అన్ని రంగాల్లో ప్రభుత్వ ప్రాధాన్యత

ఇల్లంతకుంట, ప్రభాతవా




వహిళలకు అన్ని రంగాల్లో ప్రభుత్వం సముచిత ప్రాధాన్యం కల్పిస్తుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.మండల కేంద్రములోఉన్న రైతు వేదికలోశనివారం మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమములోవారు ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎస్ హెచ్ జీ ల నుంచి రుణాలు మంజూరు చేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చైతన్య,వైస్ చైర్మన్ ప్రసాద్,డీఆర్డీఓ శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ, ఏపీఎం,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

గంభీరావుపేట, ప్రభాతవార్త



:కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శనివారంగంభీరావుపేట మండలంలోని సముద్రలింగాపూర్, గజసింగవరం, గోరంటాల, లింగన్నపేట, ముస్తఫానగర్ గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. కేంద్రాలలోని ధాన్యపు కుప్పలు, తేమశాతము పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని కోరారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి తోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:సిరిసిల్ల పట్టణం శాంతి నగర్ లోని శనివారం వికాస తరంగిణి స్వచ్ఛంద సేవా సంస్థ , లీలా శిరీష మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి సంయుక్తంగా మహిళా ఆరోగ్య వికాస్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ ధనలక్ష్మీ ׁ మహిళల్లో గర్భాశయ , క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించి, పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు, పిల్లల వైద్య నిపుణులు రాకేష్ పిల్లలను పరీక్షి ంచి మందులు అందజేశారు, కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, టీపీసీసీ కోఆర్డినేటర్ సంగీతం శ్రీనివాస్, డాక్టర్ రమేష్ , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు మడుపు శ్రీదేవి, సిరిసిల్ల వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు పత్తిపాక శ్రీనివాస్, ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్ అంజనాదేవి, చీఫ్ కోఆర్డినేటర్ మంగా, కోశాధికారి భీమనాతిని నరహరి, యువ వికాస్ కోఆర్డినేటర్ పెద్ది శ్రీనివాస్, పిఆర్ఓ మచ్చ సమ్మయ్య,సభ్యులు సంతోష్, రాజేందర్, లవంతిక, కనకరాజు, సరిత , సుజాత, శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ బకాయిల వసూళ్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారము విద్యుత్ బకాయిల వసూళ్లు నిర్వహించారు. సెస్ పరిధిలోని గృహ గృహేతర వ్యాపార వాణిజ్య సంస్థలకు చెందిన విద్యుత్ బకాయిలను వసూలు చేశారు. సెస్ కు బకాయి ఉన్న వినియోగాలు బకాయిలు చెల్లించి సంస్థకు సహకరించవలసిందిగా బకాయి పడిన వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. బకాయి వసూళ్లలో లైన్మెన్ తో పాటు సెస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణ చేపట్టాలని గ్రామస్తుల ధర్నా

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



గుండ్లపల్లి నుండి పొత్తూరు వరకు డబుల్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని పొత్తూరు గ్రామస్తులు శనివారం బ్రిడ్జి పై రాస్తారోకో చేశారు.గన్నేరువరం వరకు రోడ్డు వేస్తామనడం అనడంలో ఆంతర్య మేమిటో తెలిపాలని స్థానిక ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు.ఇల్లంతకుంట మండలానికి కూడా ఎమ్మెల్యేవని విషయం మర్చిపోవద్దని సూచించారు.గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు వెంటనే డబుల్ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఇల్లంతకుంట మండలంలో ఎక్కడ కూడా తిరుగ నీయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ శ్రీనివాస్,నాయకులు శ్రీనివాస్,గుంటి ఆంజనేయులు,బండారి మహేష్,రొండ్ల కరుణాకర్ రెడ్డి,పట్నం మహేందర్,తోడేటి సతీష్,తిరుమల్,అభి, సతీష్,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ ׁరాజం అన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నశ ముక్తా భారత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా కళాశాల యువత డ్రగ్స్ దారిన వెళ్లకుండా డ్రగ్ వలన కలిగే చెడు ప్రభావాలు, దుష్ప్రభావాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ నెలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే అనర్థాలను వివరించారు. బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని సూచించారు . మహిళా శిశు సంక్షేమ శాఖ అందిస్తున్న సేవలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ రోజా , టీమ్ మెంబర్ జనార్ధన్,జెండర్ స్పెషలిస్ట్ దేవిక, కళాశాల ప్రిన్సిపల్ , సిబ్బంది పాల్గొన్నారు.

# కొలిచినవారికి కొంగు బంగారం దొంగ మల్లన్న

**ఈ నెల 25 నుండి డిసెంబర్ 18 వరకు ఉత్సవాలు**

**బుధ,ఆదివారాలలో ఏడు వారాల పాటు బోనాలు తీసి మొక్కులు చెల్లింపు**

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**



కొలిచిన వారికి కొంగు బం గారం అయి మొక్కులు చెల్లించిన వాటికి అన్ని కార్యక్రమాలలో విజయం సిద్ధించేలా దొంగ మల్లన్న (మల్లిఖార్జున) స్వామి అండగా ఉంటాడని ప్రజల న మ్మకం.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్ల న్నపేట గ్రామంలో శ్రీమల్లి కార్జునస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే దొంగ మల్లన్నగా షష్టి మల్లన్నగా పూజలు అందు కుంటున్నారు. ఏటా మార్గశిర మాసం శుద్ధపంచమితో మొదలుకొని షష్టిఏడు వారాలపాటు భక్తుల పాలిట ఇలవేల్పుగా విరజిల్లుతున్నారు.జగిత్యాల కు 12 కిలోమీటర్ల దూరంలో స్వామివారి ఆలయం లో ఈనెల 25 వ తేదీ నుంచి డిసెంబర్ 18 వరకు ఉత్సవాలు వైభవోపేతంగా జరుగుతాయి.

### జాతర విశిష్టత

ఆలయంలో ఏటా మార్గశిరమాసం శుద్ధ పంచమి రోజున మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవం, దండివారం జాతర, నాగవెల్లితో మహావైభవంగా ప్రారంభమై మార్గశిర బహుళ త్రయోదశి చివరి రోజు వరకు షష్టిఏడు వారాలు జాతర సాగుతుంది. స్వామి వారికి ప్రీతికరమైన ఆది, బుధవారాల్లో జాతర భక్తులతో సందడిగా ఉంటుంది. భక్తులు మల్లన్నను దర్శించుకుని పట్నాలు వేసి బోనాలు సమర్పిస్తారు.

### దొంగలు నిర్మించిన ఆలయం

పూర్వం దొంగలు మల్లన్నపేటకు దగ్గరలో ఉన్న పోలాస గ్రామం నుండి రాత్రి పూట ఆవులను దొంగతనం చేసి మల్లన్నపేటకు వచ్చారట ఆ విషయం ఎవరికి తెలియకుండా తాము తప్పించుకోగలిగితే గుడి కట్టిస్తామని అక్కడే ఉన్న శివ లింగానికి మొక్కుకున్నారట దొంగలను వెంబడించుకుంటూ వచ్చిన వారికి ఆవులు రంగు మారి గుర్తు పట్టకుండా ఉండటంతో వారు వెనక్కి వెళ్లిపోయారట దాంతో దొంగలు తాము మొక్కుకున్న విధంగా బండరాళ్లను తెచ్చి ఒక్కరాత్రి లోనే ఆలయాన్ని నిర్మించి పారిపోయారట. ఈ విషయం గ్రామస్థులకు తెలియటంతో అప్పటి నుండి దొంగ మల్లన్న ఆలయంగా పిలుస్తున్నారని నానుడి.అప్పటి నుండి దొంగమల్లన్న స్వామి ఆలయం లో పట్నాలు వేసి బోనం తీసి మొక్కులు చెల్లించుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని భక్తుల నమ్మకం.

### భక్తి శ్రద్ధలతో బోనం



దొంగ మల్లన్నకు బోనం సమర్పించడం ఒక సంప్రదాయం. భక్తులు తమ మొక్కులు తీర్చుకోవడానికి నూతనంగా పండించిన కొత్త బియ్యం తో కొత్త కుండలో బోనం బియ్యం బెల్లం తో బోనం తయారుచేసి ఢమరుక నాదాలతో బంగారం(పసుపు) తో బోనంపై చల్లుకుంటూ ఆలయం వద్దకు చేరుకుని ఆలయం చుట్టూ ప్రదక్షి ణ చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పిస్తారు.

### పూజలు నిర్వహించనున్న ఒగ్గు పూజారులు..

దొంగ మల్లన్న ఆలయ పూజలలో ఒగ్గు పూజారులు శివుని ఢమరుక ద్వానాలతో ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. వారు తమ ఒగ్గు కథల ద్వారా మల్లన్న కథను వివరిస్తూ, ప్రత్యేక పూజలు చేస్తారు.ఒగ్గు ముఖ్యంగా, జాతర సమయంలో ఒగ్గు పూజారులచే నిర్వహించబడే మహా పెద్ద పట్నం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

### మల్లికార్జున స్వామి ఉత్సవాలు

ఈ నెల 25 వ తేదీ మంగళవారం నుండి డిసెంబర్ 18 గురువారం వరకు జాతర ఉత్సవాలు కొనసాగుతాయి. 25 వ తేదీ మంగళవారం రాత్రి స్వామి వారి కళ్యాణ మహోత్సవము,26 వ తేదీ బుధవారం దండివారం,28వ తేదీ శుక్రవారం నాగవెల్లి, డిసెంబర్ 18 వ తేదీ గురువారం రోజున ఉదయం మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, చండి హవనము, పూర్ణాహుతి కార్యక్రమాలు పూర్తయి జాతర ఉత్సవాలు ముగుస్తాయని భక్తుల కు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఆలయకార్యనిర్వహణాధికారి యం. విక్రమ్ కొండూరి శాంతయ్య ఫౌండర్ ట్రస్టీ తెలిపారు.

### ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఈనెల 25 వ తేదీ దండి వారంతో మొదలు కొని ఉత్సవాలు పూర్తయ్యేవరకు జరిగే జాతర సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తుంది. జగిత్యాలలోని పాత బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతామని ఆర్టీసీ అధికారులు ప్రకటించారు.

### ఇబ్బందులు కలగకుండా చూడాలి

### డీఎస్పీ రఘుచందర్

ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బంది కలగనీయొద్దని జగిత్యాల డిఎస్పీ రఘు చందర్ అన్నారు. మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. క్యూలైన్లు, పార్కింగ్ సౌకర్యంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని దొంగ తనాలు ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు.

## గోవిందా రాజుల స్వామి వారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ గోవిందారాజుల స్వామి వారిని శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఆది శ్రీనివాస్ కుటుంబ ఇలవేల్పు గోవిందరాజుల స్వామి కావడంతో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ నాయకులు ఎగోళ్ళపు శ్రీనివాస్, ముస్కు ముకుంద రెడ్డి, నాగరాజు, రామిని సాయి, గొట్టె ప్రభాకర్, పులి సత్యం, బొల్లి పెల్లి చిరంజీవి, రఘుపతి, లక్ష్మారెడ్డి, కరీం, దారం చంద్రం తదితరులు ఉన్నారు.



## లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

### జడ్జి శ్రీనివాస రావు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

రాజీ మార్గమే రాజమార్గమని, డిసెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని ఖని అదనపు జిల్లా జడ్జి డాక్టర్ టీ.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక అదనపు జిల్లా న్యాయ స్థానం ప్రాంగణంలో సబ్ డివిజన్ పోలీసు అధికారులు, న్యాయమూర్తులతో కలిసి లోక్ అదాలత్ సన్నాహక సమావేశం నిర్వహించారు.సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ,"ఇరువర్గాలు రాజీ కుదుర్చుకుంటే ఒకరు గెలిచి, ఒకరు ఓడినట్టు కాదు. ఇరువురికీ శాంతి లభిస్తుంది" అని అన్నారు. క్రిమినల్ కేసులు, మోటార్ వాహన భీమా, గృహహింస, వరకట్న వేధింపులు, వివాహ సంబంధ కేసుల్లో రాజీకి ముందుకు రావాలని సూచించారు.ఈ సందర్భంగా ఖని సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్ సింగ్, మున్సిఫ్ మేజిస్ట్రేట్లు వెంకటేష్ దుర్వ, ఏజీపీ శాంతన్‌కుమార్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలికల పద్మజ, సీఐలు ఇంద్రసేన్‌రెడ్డి, ప్రసాదరావు, ప్రవీణ్‌కుమార్, రాజు గౌడ్, రాజేశ్వర్‌రావు, ఎస్ఐలు వెంకటస్వామి, శ్రీనివాస్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## సీనియర్ పురుషుల జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ శ్రీ చైతన్య పాఠశాలలో జగిత్యాల జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషుల సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ చెన్ను వెంకటేష్ తెలిపారు ఇందులో ఎంపిక చేయబడిన క్రీడాకారులు ఈనెల 28 నుండి 30 వ తేదీ వరకు ఆదిలాబాద్ జిల్లాలో జరిగే 12వ సీనియర్ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు ఈ ఎంపిక పోటీలకు ముఖ్య అతిథిగా శ్రీ చైతన్య కేజీఆర్ పాఠశాలల డైరెక్టర్ క్యాతం గోవర్ధన్ రెడ్డి విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ క్యాతం గంగారెడ్డి,ప్రిన్సిపాల్ పూర్ణ చందర్,సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన దావ వసంత సురేష్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో శనివారం రోజున జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పర్యటించారు పోలాస గ్రామానికి చెందిన ఆరే తిరుపతి హార్వెస్టర్ ప్రమాదవశాత్తు కాలిపోగా వారిని పరామర్శించి ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం లక్షీ మ్మపూర్ గ్రామానికి చెందిన అదిరవేణి రామవ్వ ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోగా వారిని పరామర్శించి,సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం త్వరగా ఇప్పించాలని అన్నారు వారి వెంట జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి నాయకులు పొచమల్లు మల్లయ్య శేఖర్ రెడ్డి స్వామి రెడ్డి రాజి రెడ్డి హరీష్ రంజిత్ మొగిలి రాజేష్ అఖిల్ సత్తన్న రమణ,రాజేష్ చేతన్ రహీన్,తదితరులు ఉన్నారు.

## జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డి బాధ్యతలు స్వీకరణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**




జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీగా శేషాద్రిని రెడ్డినీ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కనును అందజేయడం జరిగింది.

# అచీవర్స్‌లో ఘనంగా బాలల దినోత్సవ ముగింపు వేడుకలు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకొని గతవారం రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా శనివారం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సి. హెచ్ .వెంకటేశ్వర్లు , ప్రిన్సిపాల్ సి. హెచ్. పల్లవి లతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన వి4సి ఫౌండర్ కె. వేణుగోపాల్ రెడ్డి సంయుక్తంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుంది అనే విషయంపై అవగాహన కల్పించడానికి నృత్యాలు, నాటికలతో వివరించడం జరిగింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాలలో చెట్లు వాటి సంరక్షణ, ఉపన్యప్రాణుల సంరక్షణ, మంచి అలవాట్లు, నీటిని ఎలా ఒడిసి పట్టుకొని మన అవసరాలకు అనుగుణంగా వాడుకోవాలో, కరాటే విన్యాసాలు, వివిధ విషయ పరిజ్ఞానంపై ప్రదర్శనలు ప్రదర్శించి ఆహుతుల్ని ఆకట్టుకున్నారు. బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖన, ఉపన్యాస, పాటలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.



పాఠశాల డైరెక్టర్ సి. హెచ్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాలల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి సంవత్సరం విద్యార్థినీ విద్యార్థులను వివిధ రంగాలలో ఉత్తేజపరచడానికి, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంలో నిరక్ష్యంల్ల చేయడం వలన ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల సిబ్బంది , విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

## మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్: ప్రభాతవార్త:

తెలంగాణలోని కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను ఇవ్వాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించినట్లు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరమ్మ మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అడిషనల్ కలెక్టర్ తనాజీ వాకడే హాజరై మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జన్మదిన సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రతి మహిళకు చీరలను అందించడమే లక్ష్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని, మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో మొత్తం 14,682 మహిళా సంఘాలకు గాను తొలి విడతగా 12,600 సంఘాలకు చీరలు సిద్ధమయ్యాయన్నారు. అర్హత ఉన్న 18 ఏళ్లకు పైబడిన ప్రతి మహిళకు చీరలు అందించే విధంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మానకొండూర్ మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో 1,382 మహిళా సంఘాల సభ్యురాళ్లందరికీ చీరలు అందుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యమనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో మహిళలను భాగస్వామ్యులను చేస్తున్నామన్నారు. ప్రభుత్వం కొలువుదీరిన



డిసెంబర్ 9న మొట్ట మొదటగా మహాలక్ష్మి మ్ర పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యాన్ని కల్పించామని తెలిపారు. మహిళలు ఆర్థికగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెట్రోల్ బంకులు, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళాశక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు, సన్న బియ్యం, స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్, జడ్పీ డిప్యూటీ సిఈఓ పవన్ కుమార్, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడిఓ వరలక్ష్మి మ్ర, మార్కెట్ చైర్మన్ ఓదెలు, వైస్ చైర్మన్ తిరుమలరెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, డిపిఎం సుధారాణి, మండల కాంగ్రెస్ నేతలు తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, రామిడి శ్రీనివాసరెడ్డి, గుజ్జ ప్రభాకర్, కోంద్ర సురేష్ , కనకం అశోక్, చలిగంటి సంపత్, కనకం కుమార్, వాల అంజిత్ రావు, ముక్కెర సతీష్, ఎడ్ల శ్రీధర్, సిసిలు, విఏఓలు, స్వశక్తి సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.

# ఆక్రమణలపై కొరడా ఝరూ

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:



నగర వ్యాప్తంగా టౌన్ ప్లానింగ్ విభాగం " బెట్టర్ స్పేసెస్... బెట్టర్ కేఎంసి " స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం రోజు 17 వాణిజ్య భవనాలకు నోటీసులు జారీ చేశారు... భవనాల సెల్లార్ లను వేరే ఏ విధమైనటువంటి కార్యక్రమాలకు ఉపయోగించకూడదని మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పేర్కొన్నారు. నోటీసులు జారీ చేసిన భవన యజమానులను వెంటనే సెల్లార్లు కాళీ చేసి పార్కింగ్ కోసమే వాడాలని సూచించారు. బెట్టర్ స్పేసెస్... బెట్టర్ కేఎంసి కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందన్నారు...

# మానకొండూర్ మండల
# వార్డుల రిజర్వేషన్లు ఖరారు

మానకొండూర్: ప్రభాతవార్త:



మానకొండూర్ మండల సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లను శనివారం అధికారులు వెల్లడించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని 29 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవో వరలక్ష్మి వెల్లడించారు. మండలంలో 29 గ్రామ పంచాయతీలలో మొత్తం 280 వార్డులు ఉండగా ఎస్సీ మహిళలకు 20 వార్డులు, బిసి మహిళలకు 36 వార్డులు, జనరల్ మహిళలకు 62 వార్డులు రిజర్వేషన్ లు కేటాయించబడినట్లు తెలిపారు. 162 వార్డులు జనరల్ కేటాగిరిగా రిజర్వ్ అయినట్లు ఎంపిడిఓ తెలిపారు. సర్పంచ్ రిజర్వేషన్ లు జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో వెల్లడించినట్లు తెలిపారు.




# మాస్టర్స్ అథ్లెటిక్స్ విజయవంతం చెయ్యండి

కరీంనగర్ స్పోర్ట్స్ ,ప్రభాతవార్త:




కరీంనగర్ లో జరుగబోయే మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేయాలని జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్ చాట్ల, సెక్రటరీ నీలం లక్ష్మణ్ అన్నారు. శనివారం నగరంలోని ఐఎంఏ హాల్లో అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ డిసెంబర్ 13, 14న రెండు రోజులపాటు అంబేద్కర్ స్టేడియంలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతీ ఒక్కరినీ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో అథ్లెటిక్స్ నిర్వహిస్తున్నామన్నారు. గతంలో 2014లో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించామని, స్టేట్ మీట్ విజయవంతం చేసేందుకు నగర ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ జనరల్ సెక్రటరీ నీల్లం లక్ష్మణ్, ట్రెజరర్ కుడాల శిరీష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పెంచాల కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్జీఎఫ్ జోనల్ క్రికెట్ పోటీలకు మానేరు విద్యార్థులు

కరీంనగర్ స్పోర్ట్స్ ,ప్రభాతవార్త:




జిల్లా పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కరీంనగర్ లోని మల్కాపూర్‌లో జరిగిన ఎస్జీఎఫ్‌జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో మానేరు విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటి జోనల్ పోటీలకు ఎంపికైనట్లు పిఈటి సిలీవేరి మహేందర్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. అండర్ 14 విభాగంలో జైనుల్లా, వినీష్ పటేల్ రాణించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యా ర్థులను మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి అభినందించారు. భవిష్యత్ లో క్రికెట్ లో ఉన్నత స్థాయి ఎదగాలని సూచించారు. విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీత రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ సరితా రెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

# రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు
# ఎంపికైన పారమిత విద్యార్థులు

కరీంనగర్ స్పోర్ట్స్ ,ప్రభాతవార్త:

కరీంనగర్ పారమిత ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కె. సాయి విగ్నేష్, ఖాజా అజీన్ ఖాద్రి, పణవి రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. దస్గర్ వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కరీంనగర్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి జూనియర్స్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్సిప్ బాల బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి హన్మకొండ పట్టణంలో తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియెషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 11వ రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో విద్యార్థులు పాల్గొంటున్నారని అన్నారు. పోటీలలో పాల్గొనే విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద రావు, డైరెక్టర్లు అనుకర్ రావు, వినోదరావు, బాలాజీ, కవిత ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.



## స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మందికి స్పూర్తినిచ్చిన గీతం వందేమాతరం.. .

### మున్సిపల్ కమీషనర్ అయాజ్, బిజెపి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్‌రెడ్డి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో మందికి స్పూర్తినిచ్చిన గొప్ప గీతం వందేమాతరమని, ఈ గీతాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి బంకించంద్ర చటర్జీ అని మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. శనివారం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ



జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో వందేమాతరం గీతలాపాన కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలతో, విద్యార్థులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్ రెడ్డిలు హాజరై మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని బంకించంద్ర చటోపాధ్యాయ 1875లో రచించారని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ గీతం ఎంతో మందికి సూర్పిగా నిలిచిందని వారు కొనియాడారు. వందేమాతరం గీతాన్ని బంకించంద్ర చటర్జీ 5 చరణాలుగా రచించిన అనాటి కాంగ్రెస్ పాలకులు కొన్ని వర్గాల మెప్పుకై రెండు చరణాలకు కుదించారని, నేడు జాతీయవాద ప్రభుత్వం జాతీయవాదులు వందేమాతరం గీతం స్పూర్తిని ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో మండల విద్యాదికారి హేమలత, జిల్లా వందేమాతరం కో ఆర్డినేటర్ ఆకుల రాజేందర్, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు, జీడి మల్లేష్, సంపెల్లి సంపత్‌రావు, స్వరూప, ఉడ్గుల మహేందర్, పొనగంటి రవిలతో పాటు పలువురు నాయకులు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెప్మా కార్యక్రమాలపై అర్పిలతో ప్రత్యేక సమావేశం..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ఆర్పీలు మహిళ సంఘాలలో ఉన్న సభ్యులలో ప్రతిభను గుర్తించి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని మెప్మా పిడి స్వరూపరాణి, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌లు అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్పీల ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా మెప్మా పిడి స్వరూప రాణి, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మాలో ఉన్న ఆర్పీలు మీ పరిధిలో ఉన్న ప్రతి సంఘానికి లోన్ ఇప్పించడం, కట్టించడమే కాకుండా వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని అన్నారు. కరీంనగర్ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో కొన్ని అంశాలలో జమ్మికుంట మున్సిపాలిటీ ముందు వరుసలో ఉందని, రానున్న రోజుల్లో పూర్తి స్థాయిలో ముందు వరుసలో ఉంచాలని అన్నారు. ముందుగా పిడిగా బాద్యతలు స్వీకరించిన అనంతరం జమ్మికుంట మొదటి సారిగా వచ్చిన స్వరూపరాణిని జమ్మికుంట పట్టణ సమాఖ్య ఓబిలు పూల మొక్కతో ఘనంగా సన్మానించారు. మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్పి అబేధబాను ఫోటో ఫ్రేమ్‌ను పిడి స్వరూపరాణికి అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మెప్మా డిఎంసి శ్రీవాణి, స్త్రీనిధి ఆర్ఎం షేక్ మాధర్, ఇంచార్జి టిఎంసి మల్లీశ్వరి, డిపిఓ సతీష్, టిఎల్ఎఫ్ ఓబిలు కవిత, గీత, లావణ్య, స్వర్ణరేఖ, సిఎల్ఆర్పిలు జ్యోతి, మంజులలతో పాటు పలువురు ఆర్పిలు, సమాఖ్యల ఓబిలు పాల్గొన్నారు.



## చెక్‌డ్యాం కూల్చివేత.. రైతుల ఆగ్రహం..

### నిందితులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి.. రైతుల డిమాండ్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర సిద్ధించిన తర్వాత గ్రామాలలో నీరు నిల్వ ఉండేందుకు చెక్‌డ్యాంలు నిర్మించారు. వాటి ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలోని తనుగుల వాగుపై నిర్మించిన మానేరు చెక్‌డ్యాంను శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడంతో గ్రామలన్ని ఒక్కసారిగా అవాక్కుగురైయ్యారు. చెక్‌డ్యాం నిశితంగా కూల్చివేయడంపై అక్రమ ఇసుక మాఫీయా కుట్ర ఉందేమోనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనుగుల వాగులో కొంతకాలంగా సాగుతున్న కోట్లాది రూపాయల అక్రమ



ఇసుక తవ్వకాలకు ఈ చెక్‌డ్యాం అడ్డంగా ఉందని, ఈ అడ్డంకిని తొలగించుకునేందుకు రాత్రి వేళల్లో పథకం ప్రకారం కూల్చివేసారని చుట్టు పక్క గ్రామాలలో రైతులు చర్చించుకుంటున్నారు. గతంలో విలాసాగర్ చెక్ డ్యాంను ఇలాంటివారే కూల్చివేసారని, చెక్‌డ్యాంలను లక్ష్యంగా చేసుకుని కూల్చివేయడంపై రైతులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాంలను కూల్చివేయడం వల్ల వాగుల్లో నీటి నిల్వలు పూర్తిగా నశించిపోతాయని, పంటల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కూల్చివేత వల్ల వావిలాల, మీర్జంపేట, గుంపుల తనుగుల, శంభునిపల్లి, పాపక్కపల్లి, పోచంపల్లి, నాగారం లాంటి గ్రామాల వ్యవసాయాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. వేల ఎకరాల్లో సాగునీటి సరఫరా నిలిచిపోయిందని, ప్రజా సొమ్ముతో ప్రభుత్వం నిర్మించిన ఈ ఆస్తిని కూల్చివేయడానికి మాఫీయాకు ఇంత దైర్యం ఎక్కడి నుంచి వచ్చిందని..? రాజకీయ అండ, అధికారుల మౌనమేనా...? వీరికి బలం చేకూరుస్తుంది ఎవరు..? అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూశాఖ, పోలీసులు విచారణ త్వరితగతిన చేపట్టాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు. ఈ కూల్చివేతల వెనుక ఉన్న ఇసుక బకాసురులను వెలికితీసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చెక్‌డ్యాంను అత్యవసర ప్రాతిపదికన పునర్మించాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ప్రతి మహిళను గౌరవించడం ప్రజా ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు ఒడితల ప్రణవ్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు సాంబశివరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎగ్గటి సదానందంలు పంపిణీ చేయగా, ఇల్లందకుంట మండలం గడ్డివానిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ మహిళలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతి మహిళను సగౌరవంగా జీవించాలనే ఉద్దేశంతో ప్రతి మహిళకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని వారు అన్నారు. ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు అందిస్తున్న చీరలు వాటి నాణ్యతపై చర్చించారు. గతంలో కంటే బిన్నంగా చీరలు నాణ్యతతో అందిస్తున్నారని మహిళలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంటేనే ప్రజా సంక్షేమం కోసం ఆలోచన చేసే ప్రతి పనిలో నాణ్యతను చేపించి, ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్, గ్రామ కార్యదర్శి అంజిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మ్యాకమల్ల అశోక్, మహిళా సంఘాల సభ్యులు పలువురు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్లు వెంటనే ఉప సంహరించుకోవాలి..

### సిఐటియు నాయకులు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కార్మికులు పొరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలో కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్‌లను అమలుకు ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాందీచౌక్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ




సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు సాధించుకున్న చట్టాలను నిర్వీర్యం చేసే కుట్రలో పెట్టుబడిదారులకు కార్పోరేట్ కంపెనీలకు మేలు చేసేందుకు కార్మిక చట్టాలను సవరిస్తూ 29చట్టాలను సవరించి కార్మికులకు ఉపయోగపడే చట్టంలోని అంశాలను తొలగిస్తూ నాలుగు లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్ తీసుకవస్తూ అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, ఆ కోడ్‌లను వెంటనే ఉప సంహరించుకోవాలని శంకర్ డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా కొద్దిమంది పెట్టుబడిదారుల కోసం చట్టాలను సవరించి అమలు చేస్తుందని, గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టి బీహార్ ఎన్నికలు అయిపోగానే కార్మికులపై భారం మోపే విధంగా నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. రానున్న రోజుల్లో అన్ని సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున దేశం మొత్తం పొరాటాలకు రూపకల్పన జరుగుతుందని, ఇప్పటికైన ప్రజా కార్మిక వ్యతిరేక విదానాలను విడనాడాలని సిఐటియు జిల్లా నాయకులు శంకర్ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బైరం సమ్మయ్య, బండ సురేష్, ఇల్లందుల సమ్మయ్య, పొచయ్య, చేరాలు, కర్ణాకర్, రాములు, ఓదెలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించిన రఘు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

భూటన్ దేశ రాజదాని థింపులో జరిగిన అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో భారతదేశం నుండి 35సంవత్సరాల విభాగంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వంతడుపుల రఘును శనివారం జమ్మికుంట పట్టణ కేంద్రంలో మాజీ జాతీయ క్రీడాకారులు బండ శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత రఘును ఆధర్శంగా తీసుకుని చదువుతో పాటు క్రీడలు కళల రంగాలలో రాణించి ఈ గడ్డకు గొప్ప పేరు తీసుకురావాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు మద్యం, దూమపానం, గంజాయి లాంటి అలవాట్లకు దూరంగా ఉంటూ చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రతాపరెడ్డి, ఎగితల అశోక్, సమ్మయ్య, సునీల్, న్యాయవాదులు నక్క సత్యం, పవన్‌కుమార్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్ల రద్దుకై కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలి

### టీసీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం గెజిట్ చేసిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి తీవ్రంగా వ్యతిరేకమని, వీటిని రద్దు చేయించేందుకు సమష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ అన్నారు. శనివారం సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో కార్మికులతో సమావేశమై ఆయన మాట్లాడారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, గౌరవప్రదమైన వేతనాలను పూర్తిగా దెబ్బతీసే విధంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు కట్టుబానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. దీనిని ఏ మాత్రం సహించేది లేదు" అని తీవ్రంగా విమర్శించారు. కర్మాగారాలు, కంపెనీలు 100 మందికి పైగా కార్మికులు ఉన్నప్పుడు లేఆఫ్, లాకౌట్ కోసం ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండేది. అయితే ఇప్పుడు ఆ పరిమితిని 300 మందికి పెంచడం, యాజమాన్యాలకే ఆయుధం అందించినట్టేనని శ్రీనివాస్ అన్నారు."300 మందికి లోపుగా పనిచేసే సంస్థలు యజమానులు ఇష్టం వచ్చినట్లు మూసేయవచ్చు. ఇది ఉద్యోగ భద్రతను తునాతునకలు చేసే నిర్ణయం" అని మండిపడ్డారు. ఇటువంటి హానికరమైన నిబంధనలు లేబర్ కోడ్లలో ఎన్నో చొప్పించారని తెలిపారు.

#### 29 కార్మిక చట్టాలను అమలు చేయాలి

కేంద్రం చెప్పే వలస పాలన ధోరణి ఉన్న కార్మిక చట్టాలను ఆధునికీకరిస్తున్నాం" అన్న మాటలు అబద్ధమని ఖండించారు. వాస్తవానికి కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను తాకట్టు పెడుతున్నారని వ్యాఖ్యానించారు. లేబర్ కోడ్లను రద్దు చేసి, ఇదివరకటి 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయని గుర్తుచేశారు.

#### కార్మికుల ఐక్యతతోనే పోరాటం సాధ్యం

మన హక్కుల కోసం కార్మిక వర్గం ఐక్యంగా ముందుకు రావాలి. మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలను తిప్పికొట్టాలి" అని రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సంఘం కార్యదర్శి రాసకట్ల భాస్కర్ కూడా మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కమటపు సందీప్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణ అందరి బాధ్యత

### అదనపు జిల్లా జడ్జి డాక్టర్ టీ. శ్రీనివాసరావు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సమాజంలో మహిళల భద్రత, రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఖని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ. శ్రీనివాసరావు అన్నారు. శనివారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పనిస్థలాలు, విద్యాసంస్థలు ఎక్కడైనా మహిళలను వేధించడం తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ర్యాగింగ్ లేదా ఇతర రకాల వేధింపులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు తమ



స్వీయ రక్షణ కోసం కరాటే, విలువిద్య వంటి శిక్షణలు పొందడం అవసరమని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రసూన, వైస్ ప్రిన్సిపల్ అరుణకుమారి, న్యాయవాదులు జి. భూమయ్య, అమరేశ్వరరావు, సి. హెచ్. రవీందర్ మాట్లాడుతూ మహిళల భద్రతపై చట్టాల అవగాహన పెరగాలని అన్నారు. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రశ్నలు అడిగారు.

## సర్పంచ్, పరిషత్ ఎన్నికలకు సిద్ధం కావాలి

### కాంగ్రెస్ నాయకులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రానున్న సర్పంచ్, పరిషత్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. అంతర్గాం మండలం ఆకెనపల్లి గ్రామంలో శనివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, మాజీ కార్పొరేటర్ ఎం.డి. ముస్తఫా, శ్రీ కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్ హాజరయ్యారు. సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ... గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలం రోజురోజుకూ పెరుగుతోందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని చేరవేసే నాయకత్వం అవసరమని నొక్కి చెప్పారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరాలంటే, ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి శక్తివంతంగా ఎదిగి, ప్రజాభిమానాన్ని ఓట్ల రూపంలో మార్చే సమయం ఆసన్నమైందని నాయకులు స్పష్టం చేశారు. ఈ విస్తృత సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గాదె సుధాకర్ తో పాటు ఆకెనపల్లి గ్రామానికి చెందిన పలువురు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు, నాయకురాళ్లు, యువత, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు

### నేత్రదాత బండారి శ్రీనివాస్ సంస్మరణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

నేత్రదానంతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని సదాశయ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తి, గౌరవ సలహాదారులు నూక రమేష్ అన్నారు. భాస్కర్ రావు నగర్‌లో నివసించే బండారి శ్రీనివాస్ (41) 12.11.2025న మరణించగా శ్రీనివాస్ నేత్రాలను సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేకరించారు. శనివారం వారి స్వగృహంలో స్పందన స్కూల్ పాశం ఓదెలు ఆధ్వర్యంలో అధ్యక్షతన శ్రీనివాస్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, స్థానికులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. అనంతరం నేత్రదాత ఆత్మశాంతికి మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీనివాస్ కుటుంబ సభ్యులు భార్య స్వర్ణలత, తల్లి నాగమణి, కొడుకులు నాగ సుప్రీత్, శివ సాకేత్, బావమరిది వోడ్నాల రాజేంద్ర ప్రసాద్, వారి పెదనాన్న బండారి రాజమోళిలకు అభినందన పత్రం అందించారు. నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్. వాసు, సలహాదారులు లగిశెట్టి చంద్రమోళి, మాజీ కార్పొరేటర్ మారెల్లి రాజిరెడ్డి ,పెద్దపెల్లి జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత, కాలనీ పట్టణ అధ్యక్షులు అనంతరాములు అభినందించారు. శ్రీనివాస్ అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# పెద్దపల్లి వార్త



## జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపిక పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్ జరుగనుంది. ఈ రాష్ట్ర స్థాయి పోటీల కోసం పెద్దపల్లి జిల్లా క్రికెట్ జట్టుకు క్రీడాకారులను ఎంపిక చేసేందుకు శనివారం యైటింక్లయిన్‌కాలనీలోని అబ్దుల్ కలాం స్టేడియంలో పోటీలను నిర్వహించారు. ఈ ఎంపిక పోటీలకు జిల్లాకు చెందిన 30 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 15 మందిని ఎంపిక చేసినట్లు సెలెక్టర్లు పింగిళి కృష్ణా రెడ్డి, కె.నర్సింహా రెడ్డి తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారిలో షేక్ ఫరహా, దీపక్, శివ, పి.వేణు, ఎస్.అరవింద్, బి.ప్రకాష్, సత్యతేజ, ఎస్.గణేష్, షేక్ సాదిక్, డి.వేణు, సెల్వ, ఆదిత్య, బి.లోకేష్, ఎస్.విష్ణు వర్ధన్ రెడ్డి, మధూకర్, కాచే అనిరూద్‌లు ఉన్నారు.

## వైద్య శిబిరం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు టీబి ముక్తిభారత్కార్యక్రమంలో భాగంగా డాక్టర్లు వైద్య పరీక్షలతో పాటు 112 మందికి ఎక్స్రే పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ టీబీ వ్యాధి గురించి వివరించారు. టీబి వచ్చినవారు మందులు వాడే విధానం గూర్చి కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు మహేందర్, సత్యనారాయణ రావు, హెచ్ ఈ ఓ శ్రీనివాస్ వినీత్, పిహెచ్ఎన్ భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం సరోజన, ఎస్ టి ఎస్ శ్రీనివాస్, ప్రకాష్ ఆశాలు సరోజన, భూలక్ష్మి, శారద మోనిక తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు రైజింగ్ సన్ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక య్యారు. ఈ నెల 15న పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో రైజింగ్ సన్ పాఠశాల విద్యార్థులు అండర్ 13 బాలికల విభాగంలో వినయా, సంతోష్, అండర్ 13 బాలుర విభాగంలో సమీర్ రజా, ఫర్మాన్, అండర్ 15 విభాగంలో గణేష్ మంచి ప్రతిభ కనబరిచారు. వీరు ఈనెల 28, 29, 30 తేదీలలో హైదరాబాద్ మొయినాబాద్‌లోని ఫైర్ఫాక్స్ స్పోర్ట్స్ అండ్ రిసార్ట్స్ జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారని వ్యాయామ ఉపాధ్యాయులు తగురం తిరుపతి తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ సయీద్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు హాకీమ్ ఖాన్ అభినందించారు.

# మహిళలే కేంద్రంగా సంక్షేమ పథకాలు అమలు

### తెలుగింటి ఆడపడుచులకు సర్కారు సారే

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర,ప్రభాత వార్త:** మహిళలే కేంద్రంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నరు. గంగాధర మండలం మధురానగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో శనివారం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు మహిళలకు చీరలను అంద జేశారు. అలాగే మండలంలోని గ్రామాలకు చెందిన 31 మంది లబ్ధి దారులకు రూ. 31,03,596 రూపాయల విలువైన కల్యాణ లక్ష్మి చెక్కులు, 34 మంది లబ్ధి దారులకు రూ. 8,57,500 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... మహిళలే కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు నాణ్యమైన చీరల పంపిణీ వారి ఆత్మ గౌరవానికి తోడ్పాటున అందిస్తుందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి ఆడపడుచుకు ఇందిరా మహిళా శక్తి చీరను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి ఆర్డర్లు ఇవ్వడం ద్వారా చేనేత కార్మికులకు చేతినిండా ఉపాధి దొరికిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహిళలకు ఇందిరమ్మ



చీరలను పంపిణీ చేయడంసంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన చీరలను చూసి ఆడ పడుచులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమల్ల మనోహర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, బూరుగు గంగన్న, రేండ్ల రాజిరెడ్డి, గుజ్జుల బాపురెడ్డి,మంత్రి మహేందర్,గరిగంటి కరుణాకర్, బొంగని సాయన్న,, వంగల శ్రీనివాస్,ముద్దం నగేష్, కనకట్ల తిరుపతి,అట్ల శేఖర్,, దోమకొండ మహేష్,దీకొండ మధు,జితేందర్,కడారి కుమారస్వామి, బీర్ల ఆనంద్, పొత్తూరి ప్రభాకర్,మ్యాక వినోద్,కోలాపురి లక్ష్మణ్,పెద్దోళ్ల రాజేశం, గడ్డం అంజయ్య, గంగాధర ప్రవీణ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషి

### గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం కోసం రూ. 5 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

**గంగాధర,ప్రభాత వార్త:** విద్యతోనే అభివృద్ధి సాధ్యం, ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి అవకాశం లభిస్తుంది. విద్యార్థులు తాము కన్న కలలను సాకారం చేసుకోవడానికి విద్య ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది. ఉన్నత విద్యావంతుడైన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ విషయాన్ని చక్కగా గుర్తించారు. గంగాధర మండలం తో పాట చుట్టు ప్రక్కల మండలాలకు చెందిన పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నతవిద్య అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచన చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ఆవశ్యకతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చొప్పదండి నియోజకవర్గం



డిగ్రీ కళాశాలను మంజూరు చేయించారు. దీంతో ఇక్కడి విద్యార్థుల 20 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. డిగ్రీ కళాశాల మంజూరు చేయించితే సరిపోలేదని, కళాశాలకు సొంత భవనం ఉండాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిర్ణయానికి వచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గంగాధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సొంత భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించారు. గతంలో ఎందరో ఎమ్మెల్యేలు వచ్చారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తామని హామీలు ఇచ్చారు. వారి హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. కానీ తాను ఇచ్చిన హామీని మరచిపోకుండా గంగా ధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయించారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. గంగా ధరలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుతోపాటు, న్వస్వత భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు చొప్పదండి నియోజకవర్గ ప్రజల నుండి అభినందనలు వెల్లువెత్తాయి.

## విద్యార్థులను అత్యున్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** తమ సిద్ధార్థ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులను అన్ని రంగాలలో అత్యున్నతులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తమ విద్యా సంస్థ పనిచేస్తుందని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి తెలిపారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రభుత్వ ఆసుపత్రి ఫైర్ స్టేషన్ లను సందర్శించి ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు పోలీసుల విధులు పనితీరు తెలుసుకున్నారు చేనేత కార్మికులను సందర్శించి దారాన్ని ఉపయోగించి బట్టలు నేసే విధానాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతున్నామని అందుకే ప్రత్యక్ష అనుభవాలను పొందేందుకు పిల్లలను క్షేత్రస్థాయిలో సందర్శనకు పంపిస్తున్నామని తెలిపారు దీని ద్వారా పొందిన విజ్ఞానము వారు ఎప్పటికీ మర్చిపోలేరని పేర్కొన్నారు

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గూడూరి సంపత్ రోడ్డు ప్రమాదంలో కోమాలోకి వెళ్లిపోవడంతో ఆపన్న హస్తం కోసం ఆ కుటుంబం ఎదురుచూస్తుంది ఈనెల12 న చొప్పదండిలోని ఒక సామిల్ లో పనిచేస్తున్న గూడూరి సంపత్ తన పనులు ముగించుకొని గుమ్లాపూర్ కు వెళుతుండగా రోడ్డు ప్రమాదం సంభవించింది బలమైన గాయం కావడంతో ప్రతిమ ఆస్పత్రిలో వైద్య చికిత్సలు అందించారు ప్రస్తుతం కరీంనగర్లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు చికిత్సకు కావలసిన ఆర్థిక స్తోమత ఆ కుటుంబ సభ్యుల వద్ద లేకపోవడంతో ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి 8978112407 చరవాణి ద్వారా సహాయాన్ని అందించాలని కోరుతున్నారు దాతలు ముందుకు వచ్చి ప్రాణ బిక్షపెట్టాలని మాజీఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ కోరుతున్నారు

# చొప్పదండి వార్త



## ప్రతి రైతు ఆయిల్ ఫామ్స్ సాగుపై దృష్టి సారించాలి

మల్యాల, ప్రభాతవార్త

ప్రతి రైతు తనకున్న వ్యవసాయ భూమిలో కనీసం ఒకటి లేదా రెండకరాలలో ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు సూచించారు, శనివారం మల్యాల మండలం మానాల రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగు లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు, డ్రిప్ పరికరాలను, మొక్కకు 90!! రాయితీ, ఒక ఎకరానికి 4200 చొప్పున మెయింటనెన్స్ డబ్బులు కూడా రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ ప్రోత్సాహకాన్ని రైతులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు, అంతేకాకుండా పంటల మార్పిడి విధానం వల్ల భూసారం అభివృద్ధిలోకి వచ్చి పంటల దిగుబడి పెరిగి రైతుకు లాభం చేకూరుస్తుందని పేర్కొన్నారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఏఈఓ మంజుల, ఉద్యవన శాఖ ఏఈఓ అనిల్ కుమార్, తక్కలపల్లి సింగిల్ విండో సీఈవో మనోజ్ కుమార్, ఫామ్ ఆయిల్ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ పాల్గొన్నారు,

## మానవత్వం చాటుకున్న గురుకుల సిబ్బంది

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణానికి చెందిన పెద్దల్లి సుధీర్ గత కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆ కుటుంబానికి మేమున్నామని పెద్దపల్లి జిల్లాలోని గర్రెపల్లి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సిబ్బంది ముందుకు వచ్చి భరోసా కల్పించారు ఈ మేరకు గురుకుల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎం మంజుల వైస్ ప్రిన్సిపల్ శశిదేవి శనివారం మృతుని కుటుంబాన్ని సందర్శించి పరామర్శించారు మృతుడు గర్రపల్లి సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాలలో తాత్కాలిక పద్ధతిన ఎలక్ట్రీషన్ గా విధులు నిర్వర్తిస్తున్నారు గత కొద్ది రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి సంతాపం తెలిపి మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు భవిష్యత్తులో కుటుంబానికి తమ అండగా నిలుస్తామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో మృతుని సోదరుడు పెద్దల్లి శ్రీకర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## స్ట్రెప్టోకినేస్ ఇంజక్షన్ ని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలి

### బిజెపి జిల్లా నాయకులు సంఘ నరేష్



**చొప్పదండి ప్రభాతవార్త,** వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు మరణాలు రోజు రోజు కు విపరీతంగా పెరుగుతున్నాయని, గుండెపోటు చికిత్స లో కీలకమైన స్ట్రెప్టోకినేస్ ఇంజక్షన్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచితంగా ఇవ్వాలని బిజెపి జిల్లా నాయకులు సంగ నరేష్ అన్నారు. ఈ నేపథ్యం లో యూపి ప్రభుత్వం తాజాగా అన్ని జిల్లాల ఆసుపత్రులు, పిహెచ్ సి ల్లో గుండెపోటు చికిత్స లో కీలకమైన ఈ ఇంజక్షన్ ని ఉచితంగా అంధిస్తూందని ,40వేల విలువైన స్ట్రెప్టోకినేస్ ఇంజక్షన్ తొలిగంట లోపె ఇస్తే గుండె నాళాల్లో ఏర్పడిన రక్తం గడ్డలను కరిగించి రోగ ప్రాణాలను కాపాడవచ్చని,ఇటీవల ఏపీలో దీనిని అందిస్తుండగా, తెలంగాణ రాష్ట్రం లో కూడ స్ట్రెప్టోకినేస్ ఇంజక్షన్ ని ప్రభుత్వం ఉచిత0గా సరఫరా చేసి గుండెపోటుతో ఇబ్బంది పడుతున్న రోగులకు ప్రాణధాన0 చేయాలన్నారు.

# చదువుకునే పేద విద్యార్థులకు అండగా బీఆర్ఎస్

### సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి

రుద్రంగి ప్రభాత వార్త: అధికారంలో లేకున్నచదువుకునే పేద విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రవేశపెట్టిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు సహకారంతో శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ వసతిగృహంలోని 31 మంది విద్యార్థులకు సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి, మాజీ ఎంపీపీ గంగం స్వరూపరాణిదుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్న రాష్ట్రంలో విద్య, వైద్యంతో పాటు ప్రజల మేలు కోసం,రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ప్రస్తుతం చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే పేద విద్యార్థులుఇబ్బందులు పడతుండటంతో గుర్తించిన కేటీఆర్, చల్మెడ



లక్ష్మీనరసింహారావులు విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారావికలాంగులకు ట్రై సైకిల్, నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువులకు కేటీఆర్ ఆర్థిక సహాయాన్ని అందించారన్నారు. దుప్పట్లు అందించిన కేటీఆర్, చల్మెడలక్ష్మీనరసింహారావుకు సంక్షేమ వసతి గృహ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్,నాయకులు గంగం మహేష్, కంటె రెడ్డి, చెప్యాల గణేష్, కాదాసు లక్ష్మణ్, ఉప్పులూటి గణేష్, తలారి నర్సయ్య, సింగారపు గంగాధర్, మల్లేశం, నరేష్,నర్సయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

---

## రైతుకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

### నకిలీ విత్తనాలు అంటగడితే చర్యలు
### మండల వ్యవసాయ అధికారి సందీప్
### డీలర్లు లైసెన్స్ రెన్యువల్, సోర్స్ సర్టిఫికెట్, ఓ ఫామ్స్ ఆడ్ చేసుకోవాలి

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త: రైతుకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని, నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి సందీప్ హెచ్చరించారు. శనివారం రబీ సీజన్ సాగు పై వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో మండలం నిజామాబాద్ గ్రామ రైతు వేదికలో డీలర్లకు, రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. అలాగే లైసెన్సులను రెన్యూవల్ చేసుకోవాలని, ప్రతి షాపులో విత్తనాల



ధరలు, స్టాక్కు సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా రశీదు తీసుకోవాలన్నారు. రైతులు లైసెన్స్ పొందిన దుకాణాల నుండే విత్తనాలను కొనుగోలు చేయాలని విత్తన రకం, సంబంధిత బిల్లును తీసుకొని బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. అనుమతి లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పద్మ, డీలర్లు పాల్గొన్నారు.

---

## కేటీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త :



మండలంలోని నిమ్మపల్లి గ్రామంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఫ్లెక్సీకి ఆటో యూనియన్ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్నసిరిసిల్ల జిల్లాలోని ఆటో యూనియన్ డ్రైవర్లకు తన స్వంత ఖర్చులతో ప్రమాద భీమా చేయడం హర్షనీయమన్నారు. అనంతరం కేటీఆర్కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ బీ ఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు దొంతరవేణి శ్రీనివాస్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్,ప్రవీణ్,ఆటో యూనియన్ సభ్యులు ఉన్నారు.

## పోషకాహారం తీసుకోవాలి

కోనరావుపేటరూరల్, ప్రభాత వార్త: గర్భిణీలు పోషకాహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్వాడీ టీచర్ విజయ అన్నారు. శనివారం మండలంలోని నిమ్మపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులకు శ్రీమంతం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఇక్కడ గర్భిణీ లు తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పేరుతో ప్రజలను భయాందోళన గురి చేస్తే సహించేది లేదు

### బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడ టౌన్, ప్రభాతవార్త: వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి ని ఎవరు అడ్డుకోవడం లేదని స్వాగతిస్తున్నప్పటికీ ప్రభుత్వ పనితీరుపైనే ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. శనివారం ఆయన వేములవాడలో మీడియాతో మాట్లాడుతూరాజన్న ఆలయంలో చేస్తున్న అభివృద్ధి ఇప్పటికీ రహస్యంగా ఉంచడమే కాకుండా కనీసం స్థానిక పట్టణ వాసులకు కూడా వెల్లడించకపోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారుఆలయ అభివృద్ధి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తామని చెప్పకుండానే రాజన్న ఆలయాన్ని మూసివేశారని, దీంతో ఇప్పటికే వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయని,వ్యాపారం నడుస్తుందో నడవదు తెలియని పరిస్థితులలో అనేక చిరు వ్యాపారులు భయాందోళన మధ్య బ్రతుకుతు న్నారని అన్నారుఅభివృద్ధి జరిగితే వ్యాపారం వృద్ధి చెందుతుందన్న ఆశ కూడా లేకుండా ఉందని,అభివృద్ధి పేరుతో ఎవరిపై విరుచుకుపడతారోనని నిత్యం భయాందోళన మధ్య రాజన్న ఆలయ పరిసరాల్లో ఉన్న కుటుంబాలు బిక్కుబిక్కుమంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన రహదారిని విస్తరిస్తామని గొప్పలు చెప్పి చివరికి వారికి కనీస పరిహార విషయంలోనూ న్యాయం చేయకుండానే బలవంతంగా కూల్చివేశారని ఆరోపించారుకన్నతల్లికి అన్నం పెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయించినట్టు ఇచ్చిన పరిహారం మీద కోర్టుకు వెళ్ళమని మాత్రం ఉచిత సలహా ఇచ్చారనీ ఎద్దేవా చేశారు.ఇప్పుడు మళ్లీ పాత ఆంధ్ర బ్యాంక్ రహదారిని ఆలయ విస్తరణ కోసం ఆక్రమిస్తున్నారనీ,దక్షిణ ప్రధాన రహ దారిలో ఉన్న ఇండ్లు, దుకా ణాల యజమానులకు పరిహారం నిర్ణయించకుండా, ఎక్కడి దాకా తీసుకుం టారని నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం ఇస్తానుసారంగా వివరిస్తున్న తీరు ప్రజాస్వామ్యానికే తీవ్ర విరుద్ధమని, ప్రధాన రహదారి లాగా అధికారంలో ఉన్నామని లాక్కుంటామని ప్రభుత్వం చూస్తే తప్పనిసరిగా బిఆర్ఎస్ పార్టీ వారికి అండగా ఉండి ప్రతిఘటిస్తామని అన్నారు.

---

# వేములవాడ వార్త



## వేములవాడలో ఘనంగా జిల్లా బిజెపి అధ్యక్షులు గోపి జన్మదిన వేడుకలు

### భీమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పట్టణ బిజెపి నాయకులు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి 55వ జన్మదినం సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి శాఖ ఆధ్వర్యంలో భీమన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం సిరిసిల్ల లో గోపి నీ కలిసి పట్టణ బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు గోపి కి రాజన్న, భీమన్న ఆశీస్సులతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, నాయకులు కట్కం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:




ప్రభుత్వ వసతి సంక్షేమ గృహాలలో ఉండి చదువుకుంటున్న పేద విద్యార్థులకు తమ వంతు సహాయంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆలోచన మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో పేద విద్యార్థులకు చలికాలం దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ తరఫున చేపట్టారు. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడ పట్టణంలోని బీసీ ఎస్సీ బాలుర, బాలికల వసతి సంక్షేమ గృహాలలో విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు వేములవాడ నియోజకవర్గం లోని ప్రభుత్వ హాస్టల్లో దాదాపు 400 పైగా దుప్పట్లను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సహకారంతో విద్యార్థులకు విద్యార్థి విభాగం నాయకులతో కలిసి, మండల అధ్యక్షులు నాయకులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దుప్పట్ల పంపిణీ కార్యక్రమం పై విద్యార్థులు స్పందించి మాట్లాడుతూ చలికాలం మాకు దుప్పట్లు చాలా సౌకర్యంగా ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు. దుప్పట్ల పంపిణీకి సహాయం చేసిన చల్మెడ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, మారం కుమార్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కొండ కనకయ్య, వాసాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పని చేయాలి

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్

మంథని రూరల్ ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్ అన్నారు. శనివారం మండలంలోని వెంకటాపూర్, ఆరెంద గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించే విధంగా గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు మంథని మండలంలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వెంకటపూర్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గా రిక్కుల రాజేందర్ఉపాధ్యక్షులు గా దాగం రమేష్ , ప్రధాన కార్యదర్శి గా పిట్టల నాగరాజుకార్యదర్శి గా చిట్యాల ప్రవీణ్ ,



కోశాధికారి గా కొత్తపల్లి మధుకర్ , అధికార ప్రతినిది గా రేగటి మల్లికార్జున,ప్రచార కమిటీ కన్వీనర్ గా నాగునూరి వెంకటేష్ తో పాటు 13 మంది కార్యవర్గ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నూకల కమల్ఈ కార్యక్రమం లోగ్రామ శాఖ అధ్యక్షులు రాజి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయుకులు అనపర్తి రాజబాపు,బండారి అంజి,పిట్టల నాగరాజు,బండారి శ్రీను,గూడ మల్లన్న,గూడ సమ్మన్నా, యూత్ కాంగ్రెస్ నాయుకులు పాల్గొన్నారు.

# గణితంలో మెలకువలపై ఉపాధ్యాయులకు శిక్షణ

మంథని రూరల్ ప్రభాతవార్త:



ఉపాధ్యాయులకు గణితంలోని మెళకువలపై రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాన్ని మంథని స్కూల్ కాంప్లెక్స్ లో శనివారం ఎంఈఓ దాసరి లక్షి ్మ ప్రారంభించారు. జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దాసరి లక్షీ ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా రెండు రోజులుగా ఇవ్వబడుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులందరూ గణితంలో, ముఖ్యంగా రాత లెక్కలలో ప్రావీణ్యం సంపాదించేలాగా కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని మంథని మండలంలో అన్ని పాఠశాలల్లో విజయవంతంగా అమలు చేయాలని, తద్వారా విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచాలని అదేవిధంగా జిల్లా విద్యా ప్రగతిలో మంథని ముందు స్థానంలో ఉండేందుకు కృషి చేయాలని కోరారు ఈ సందర్భంగా రెండు రోజులపాటు జరిగిన సమావేశాలను స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోసం శ్రీనివాస్, ఈదులపల్లి నరసింహారావు, జె సురేష్ లు ప్రణాళిక బద్ధంగా నిర్వహించారు. రిసోర్స్ పర్సన్ లు లోకే రాజ్ పవన్, బోగే చంద్రశేఖర్, మద్ది రాము, నారామల్ల లక్ష్మణ్ లు రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు గణితం లో మెలకువలను, అదేవిధంగా రాత లెక్కలను సాధించడంలో నూతన వ్యూహాలను ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు మల్లన్న, రాధికలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆరోగ్య అవగాహన శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:



కృష్ణవేణి స్కూల్లో శనివారం బాలికల ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి, వైద్యురాలు లక్ష్మీవాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యురాలు లక్ష్మీవాణి బాలికలలో సాధారణంగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి అవగాహన కల్పిస్తూ, వాటి పరిష్కార మార్గాలను వివరించారు. విద్యార్థినుల ఆరోగ్య చైతన్యంపై సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో అనేక మంది విద్యార్థినులు పాల్గొన్నారు.మంజుల శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ లక్ష్మీవాణికి ధన్యవాదాలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

## డిసెంబర్ 5లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** డిసెంబర్ 5 లోగా టెక్నికల్ కోర్స్ పరీక్షలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ ఎగ్జామినేషన్స్ సంచాలకులు టెక్నికల్ కోర్స్ పరీక్షలు జనవరి, ఫిబ్రవరి 2026 సంబంధించి లోయర్, హైయర్ గ్రేడ్ డ్రాయింగ్, ్కటెలరింగ్ ఎంబ్రాయిడరీలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో గుర్తించబడిన కేంద్రాలలో నిర్వహించబడతాయని తెలిపారు. 7వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణ్కులైన అభ్యర్థులు లోయర్ గ్రేట్ పరీక్షకు హాజరు కావడానికి అర్హులని, డిసెంబర్ 5, 2025 లోగా దరఖాస్తు చేసుకుని అట్టి డౌన్ లోడ్ చేసిన సమాచారము సంబంధించిన ఫారంలు సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, (ఇంచార్జ్) జిల్లా విద్యాశాఖ అధికారి శారద ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత కౌశిక హరి అన్నారు. కరీంనగర్ సన్‌రైజ్ ఆస్పత్రి, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రామగుండంలోని తబితా ఆశ్రమంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం కౌశిక హరి మాట్లాడుతూ... సన్‌రైజ్ ఆస్పత్రి సహకారంతో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ నేతృత్వంలో ఈ శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. చలికాలంలో పిల్లలందరూ వైద్యుల సలహాల మేరకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ... నేటి పిల్లలే రేపటి ప్రయోజకులని, ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలందరికీ ఉచిత వైద్యంతో పాటు మందులు, ఎనర్జీ డ్రింక్స్ అందించినట్లు పేర్కొన్నారు.సన్‌రైజ్ ఆస్పత్రి నిర్వహకులు మాట్లాడుతూ... నిరుపేదలు, అనాథలకు తమ ఆస్పత్రి యాజమాన్యం నిరంతరం ఉచిత వైద్య పరీక్షలు అందిస్తుందని తెలిపారు. గుండె, బీపీ, షుగర్, కంటి వైద్యం, ఈసీజీ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచితంగా పరీక్షలు, మందులు పంపిణీ చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో సన్‌రైజ్ ఆసుపత్రి మేనేజ్మెంట్ మేనేజార్ కొత్తురి రాజేందర్, కోఆర్డినేటర్ జాతకం సతీష్, మార్కెటింగ్ మేనేజర్ తిరుపతితో పాటు డాక్టర్లు, సిబ్బంది, ఐసిబిఎస్ అధికారులు కనుక రాజ, నిర్మల, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నిర్వాహకులు వై. లెనిన్, గంగరపు ప్రసాద్, నరేంద్ర, గౌస్, శ్రీనివాస్, విమల పాల్గొన్నారు.

# మంథని వార్త

## యూత్ కాంగ్రెస్ ఆరెంద గ్రామ కమిటీ ఎన్నిక

మంథని రూరల్ ప్రభాతవార్త:



రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ సూచన మేరకు మంథని మండలం ఆరెంద గ్రామంలో మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆరెంద గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని శనివారం ఎన్ను కున్నారు. అధ్యక్షునీ గా కొమ్మిడి నరేష్ రెడ్డిఉపాధ్యక్షులు గా జోడు రాజేష్, ఉయ్యాలా నవీన్ ప్రధాన కార్యదర్శి గా నూకల రాజేందర్ కార్యదర్శి గా అట్టెం రాజశేఖర్, రసమళ్ళ నవీన్ కోశాధికారి గా బిబ్బర రామకృష్ణ అధికార ప్రతినిధి గా గాడిపు మనోజ్ కుమార్ , ప్రచార కమిటీ కన్వీనర్ గా సూరగోన సాయి, మాసిరెడ్డి రాజకుమార్ తో పాటు 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## క్రైస్తవ నాయకుల సభను విజయవంతం చేయండి

మంథని ప్రభాతవార్త:



ఈనెల 24న మంథనిలో నిర్వహించనున్న క్రైస్తవ నాయకుల సదస్సు ను విజయవంతం చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి పల్లె శాంతిరాజు, నిర్వాహకులు అంకరి కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో కోరారు. మంథని పట్టణంలోని శ్రీపాదకాలనీ సీయోను చర్చిలో ఈ నెల 24న సోమవారంజరిగే అల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రైస్తవ నాయకుల సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సభకు ఏఐసీఎఫ్ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు గద్దెపాటి విజయరాజ్ ముఖ్య అతిథిగా వస్తున్న నేపద్యంలో మంథని నియోజక వర్గ క్రైస్తవ నాయకులు, మేధావులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## బకాయిలు చెల్లించి కొత్త రుణాలు పొందండి

మంథని ప్రభాతవార్త:

మహిళా సంఘాలు రుణాలు తీసుకున్న వారు బకాయిలు చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలని కమ్యూనిటీ ఆర్గనైజర్ లావణ్య కోరారు. శనివారం మెప్మా సి ఓ ఆర్పి లతో కలిసి రికవరీ చేయడానికి బకాయిలపడ్డ మహిళా సంఘాల వద్దకు వెళ్లారు. మహిళా సంఘాలు రుణాలు చెల్లించి కొత్త రుణాలు తీసుకొని మహిళా అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు ఎలాంటి పార్టీ మద్దతు లేవని వేరే ఉద్దేశాలు లేవని కొంతమంది రికవరీ చేయడానికి వెళ్లే వారి పైన సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మహిళలను కించపరిచే విధంగా ప్రచారం చేసే వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగాపట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రవేశపెట్టిన మహిళా సంఘాలకు లోను, భీమా, ప్రమాద భీమా లో భాగంగా ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఈ పథకం వర్తింప చేయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఆన్లైన్ లో పూర్తి స్థాయిలో సంఘ సభ్యులకు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## తరగతులు ప్రారంభం

గోదావరిఖని,ప్రభాత వార్త:

డా. బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (డా. బీఆర్ఏఓయూ) గోదావరిఖని స్టడీ సెంటర్‌లో డిగ్రీ విద్యార్థులకు కౌన్సెలింగ్ తరగతులు ప్రారంభమైనట్లు స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా. జి. సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా ఓ ప్రకటనలో తెలిపారు.కౌన్సెలింగ్ తరగతులను ప్రతి ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని అధిక సంఖ్యలో తరగతులకు హాజరు కావాలని వారు కోరారు.

# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రభాకర్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని మార్కెట్ కమిటీ వైస్ అన్నారు.మండలం నిజామాబాద్ గ్రామం లో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష ్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు,ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆకాశంలో సగం మహిళలు కాబట్టి ఆకాశంలో ఉన్న నీలి రంగు చీరలను ఎంపిక చేశామని, రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామన్నారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష ్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వరలక్ష్మి ్మ, మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అరుణ, ఏపీఎం సరస్వతి, నాయకులు, మహిళాలు పాల్గొన్నారు.

## టిపియుఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా నేదరి లక్ష ్మణ్ (నంచర్ల), ప్రధాన కార్యదర్శిగా విజయగిరి వంశీకృష ్ణ(పెగడపల్లి), పాఠశాల సముదాయం కన్వీనర్ లు గా గోలి సతీష్ బాబు, ఈదులాయి నాగభూషణం, కో కన్వీనర్ గా ముత్యాల స్వప్న, గంగాధర మల్లేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ముదుగంటి ప్రవీణ్ రెడ్డి, పరిశీలకులుగా తీగల శ్రీనివాస్ లు వ్యవహరించారు.

## మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

కొనరావుపేట, ప్రభాతవార్త:



మహిళా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మాజీ సర్పంచ్ చందనగిరి గోపాల్ అన్నారు శనివారం కొనరావుపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద తెలంగాణ ప్రగతి లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు కానుకగా ఇందిరమ్మ మహిళ శక్తి పేరట ఈ చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్మిత రెడ్డి మార్కెట్ డైరెక్టర్లు మాందాల లింబయ్య ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహ చారి నాయకులు ముదాం సత్యం బోయిని లింబయ్య ఐకెపి సీఏ లు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు పంపిణి

చందుర్తి, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెలిమెడ లక్ష్మీనరసింహారావు సహకారంతో చందుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సింగిల్ విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్ రావు లు పార్టీ నాయకులతో కలిసి శనివారం విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేటీఆర్ అంటే యువతకు విద్యార్థులకు ఎల్లవేళలా అండగా ఉండి ఆత్మస్థైర్యాన్ని నింపే ఓ భరోసా అని అన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గిఫ్ట్ ఏ స్మైల్ ద్వారా వసతి గృహ విద్యార్థులకు చల్మెడ సహకారంతో దుప్పట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. గతంలో సైతం అనేక కార్యక్రమాల ద్వారా వేలాదిమంది విద్యార్థులకు లాప్ టాప్ లు, వికలాంగులకు త్రీ వీలర్ స్కూటీలు, బాలింతలకు కేసీఆర్ కిట్లు ఇచ్చి రాజకీయాల్లో కేటీర్ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. లక్షి ్మనరసింహారావు సహకారంతో చందుర్తి మండలం లో భవిష్యత్తులో సైతం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, మాజీ ఏఎంసి చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, నాయకులు బైరగోని రమేష్, ఎండి ఇస్మాయిల్, చిలుక అంజిబాబు, దుమ్మ ఆనంద్, పర్శరాములు, పోతరాజు నగేష్, సమీర్, వేణు తదితరులు పాల్గొన్నారు

## చందుర్తి మండలంలో బతుకమ్మ చీరల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో బతుకమ్మ చీరలను శనివారం పంపిణీ చేశారు, ప్రభుత్వం మహిళలకు ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్వశక్తి గ్రూపు మహిళలకు చీరలను పంపిణీ చేశారు, మూడపల్లి గ్రామంలో కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అలాగే బండపల్లి, మర్రిగడ్డ గ్రామాలకు కూడా చీరల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ నాయకులు పుల్కం లచ్చయ్య, సంతి దాసు, ప్రసాద్, లక్ష ్మణ్, వట్టిమల్ల రవి, ముస్కు మల్లారెడ్డి, కటకం మల్లేశం, ఎండి అజీమ్, అన్వర్ మహిళా సంఘం గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## జీవిత బీమాతో ధీమా

### కరీంనగర్ సీనియర్ డివిజన్ మేనేజర్ శివ నాగ ప్రసాద్

ధర్మపురి, ప్రభాతవార్త:





జీవిత బీమాతో కుటుంబం ధీమాగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ అవసరాలకు అనుగుణంగా జీవిత బీమా కలిగి ఉండాలని ఎల్ఐసి కరీంనగర్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కే శివ నాగ ప్రసాద్ అన్నారు. ఎల్ఐసి ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో ధర్మపురి విద్యా సదస్సు క్యాంపెన్ ను శనివారం నిర్వహించారు. ఇటీవల జీవిత బీమా ఏజెంట్లకు ధర్మపురి విద్యాసాగర్ పేరుతో నిర్వహించిన పోటీలో విజయం సాధించిన ఏజెంట్లతో నిర్వహించిన ఇట్టి సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ డి ఎం మాట్లాడుతూ చాలామందికి సరిపడా ఇన్సూరెన్స్ లేకపోవడంతో అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఎన్నో కుటుంబాలు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అలాంటి పరిస్థితులు జరగకుండా ముందు జాగ్రత్తగా తమ కుటుంబానికి సరిపడా భీమా కలిగి ఉండాలని సూచించారు. బీమా పాలసీలు తీసుకున్న సమయంలో ప్రతి ఒక్కరూ తాము పొదుపు చేసిన డబ్బులకు ఏ బీమా కంపెనీ గ్యారెంటీ ఇస్తుందో ఆలోచించి తీసుకోవాలని, కేవలం లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థకు మాత్రమే ప్రభుత్వ గ్యారెంటీ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ సోమశేఖర రావు, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, ప్రొడక్ట్ మేనేజర్ పాండురంగారావు, జగిత్యాల సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎం.బలరామకృష్ణ, ధర్మపురి, మంతెని శాఖల మేనేజర్లు శుబాకరరావు, ఇందారపు రామ్ కిషన్, జగిత్యాల శాఖ ఏబీఎం శివరాం తదితరులు పాల్గొన్నారు.

## భారత స్కౌట్స్ గైడ్స్ అసోసియేషన్‌కు సుద్దపల్లి పాఠశాల విద్యార్థులు

పెగడపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్ద పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.ఐశ్వర్య,ఎస్.చంద్రలాస్య, ఎన్.దీప్తి, జీ.హర్షిణి భారత స్కౌట్స్ గైడ్స్ అసోసియేషన్ లో భాగంగా19వ జాతీయ డైమండ్ జూబ్లీ జంబూరికీ ఎన్నికైనట్లు స్కౌట్స్ ఉపాధ్యాయురాలు పద్మజ తెలిపారు. ఈ నెల 23 నుండి 29 వరకు ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో లో జరగనున్న క్యాంపుకు విద్యార్థులు పాల్గొననున్నారు. ఎన్నికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి రాము, ప్రధానోపాధ్యాయులు కే.శాంత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# పోక్సో కేసుల్లో 60 రోజుల్లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలి

## నేర సమీక్ష సమావేశంలో సిపి గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





పోక్సో కేసుల్లో 60 రోజుల్లోగా చార్జ్ షీట్ దాఖలు చేయాలని కమిషనరేట్ లోని పోలీస్ అధికారులకు సిపి గౌస్ ఆలం సూచించారు. శనివారం కమిషనరేట్ కేంద్రంలో నవంబర్ నెలకు సంబంధించిన నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం 63 పోక్సో కేసులు దర్యాప్తులో ఉన్నాయని, ఇందులో 32 కేసుల్లో నిర్ణీత గడువులోగా ఛార్జ్ షీట్లు దాఖలు కాలేదని సీపీ అసహనం వ్యక్తం చేశారు. పోక్సో కేసుల్లో నివేదిక వచ్చిన తేదీ నుండి 60 రోజుల్లోగా విచారణ పూర్తి చేసి ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనరేట్ వ్యాప్తంగా 2,540 కేసులు దర్యాప్తు దశలో ఉన్నాయని, వీటిలో చాలా వరకు అనవసరంగా పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, మహిళా పోలీస్ స్టేషన్, కొత్తపల్లి స్టేషన్లలో పరిమితికి మించి కేసులు పెండింగ్లో ఉన్నాయి. సాక్షుల విచారణ, ఎఫ్.ఎస్.ఎల్ రిపోర్టులు, సి.సి నెంబర్ల సేకరణలో జాప్యం లేకుండా కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కేవలం పెండింగ్ సంఖ్యను తగ్గించుకోవడానికి కేసులను దాచిపెట్టడం సహించేది లేదన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా ఎల్.ఎమ్.డి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతునాయనిప్రతిరోజు ఉదయం 710 గంటల వరకు, సాయంత్రం 47 గంటల వరకు స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించాలని ఆదేశించారు.జమ్మికుంట ఫ్లైఓవర్, కొత్తపల్లిజగిత్యాల రోడ్డులోని ప్రమాదకర ప్రాంతాల్లో రేడియం బోర్డులు, డివైడర్లు, బ్లింకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రాపర్టీ అఫెన్సెస్ (దొంగతనాలు)లో రికవరీ శాతం 42.77 మాత్రమే ఉందని, దీనిని మెరుగుపరచడానికి స్పెషల్ టీమ్లను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే, సీ.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా వచ్చిన 6,242 ఫిర్యాదులలో రికవరీ శాతం కేవలం 30!! మాత్రమే ఉందని, గత 67 నెలలుగా ఇందులో పురోగతి లేదని సీపీ అసంతృప్తి వ్యక్తం చేశారు.గుర్తు తెలియని వాహనాలు ఢీకొట్టి వెళ్ళిపోయిన కేసులలో, బాధితులకు ప్రభుత్వం నుండి వచ్చే పరిహారం (చనిపోయిన వారికి రూ. 2 లక్షలు, తీవ్ర గాయాలైన వారికి రూ. 50,000) అందేలా చూడాలన్నారు. బాధితులకు నోటీసులు ఇచ్చి ఆర్.డి.ఓ ఆఫీసులో దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని, ఇది పోలీసుల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుందని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా పలువురు హిస్టరీ షీటర్లు నేరాలకు పాల్పడుతున్నట్లు గమనించామని, వీరిపై కఠిన నిఘా ఉంచాలని సీపీ ఆదేశించారు.ప్రతి నెలా 10వ తేదీన 50 శాతం మందిని, 20వ తేదీన మిగిలిన 50 శాతం మంది రౌడీ షీటర్లను ఖచ్చితంగా తనిఖీ చేయాలి.రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలి. మండల స్థాయి పోలీస్ స్టేషన్ పరిధిలో రోజుకు కనీసం ఒక కేసు, ఇన్స్పెక్టర్/ఎస్.హెచ్.ఓ స్టేషన్ల పరిధిలో మరిన్ని కేసులు నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలి. కరీంనగర్ టూ టౌన్, త్రీ టౌన్, రామడుగు, గంగాధర స్టేషన్ల పరిధిలో ఇసుక కేసులు నమోదు కాకపోవడంపై సీపీ ఆరా తీశారు. గ్రామాల్లో గస్తీ నిర్వహించి అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. జమ్మికుంటలో చెక్ పోస్ట్ ఏర్పాటును త్వరగా పూర్తి చేయాలి. కమిషనరేట్ పరిధిలో శిక్షల శాతం 35.8!! గా ఉంది. దీనిని పెంచేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం చేసుకోవాలి. పెండింగ్లో ఉన్న 434 నాన్‌బెయిలబుల్ వారెంట్లను అమలు చేయడానికి కరీంనగర్ టౌన్ ఏసీపీ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపి భీంరావు (ఏ.ఆర్.), ఏసీపీలు వెంకటస్వామి, యాదగిరిస్వామి , మాధవి , శ్రీనివాస్ , శ్రీనివాస్ జి, వేణుగోపాల్, విజయకుమార్, వాసాల సతీష్ లతో పాటు ఇన్స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పేద మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:



పేద మహిళల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం రుద్రంగి మండకేంద్రంలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరలను అధికారులు, నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యేఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకుఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తున్నామని, రేషన్ కార్డు ఉన్న ప్రతిఒక్కరికి చీరలు ఇస్తామని తెలిపారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని నూతన అంగన్వాడీ కేంద్రాన్ని నాయకులతో కలిసి ప్రారంభించి చిన్నారులకు దుస్తులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, తాసీల్దార్ పుష్పలత, ఎంపీడీఎ నటరాజ్, ఎపిఎం రాజు, మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీసర్పంచ్ తర్రె ప్రభలత, నాయకులు తర్రె మనోహర్, కొమురె శంకర్, ఎర్రం గంగనర్సయ్య, గంగమల్లయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, అభిలాష్,లింగం, లచ్చిరెడ్డి, శ్రీనివాస్లతో పాటు మహిళ సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# అర్హులైన మహిళలందరికి ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తాం

## నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్

వీణవంక, ప్రభాత వార్త:



18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఉచిత ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ పుట్టిన రోజు పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా శక్తి కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. చీరలు తీసుకొన్న మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. గతంలో ఇచ్చిన చీరలు నాణ్యతతో లేవని, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తున్న చీరలు నాణ్యతతో కూడినవని మహిళలు అన్నారు. చీరల పంపిణీ తో మండలమంతా పండుగా వాతావరణం నెలకొంది. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ... ఏమైనా చీరలు తక్కువ వచ్చిన ఇస్తామని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్ ప్రయాణం, సబ్సిడీ గ్యాస్, సన్న బియ్యం తో పాటు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గుర్తుంచుకోవాలని మహిళ లను కోరాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి, మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గెల్లు శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు పంజాల సతీష్, మధుకర్, బిక్షపతి, రాపర్తి రవి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### – పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ప్రణవ్...

పోతిరెడ్డిపల్లి గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ ముదిరాజు కులస్థులు నిర్మిస్తున్న పెద్దమ్మ గుడి స్థలాన్ని పరిశీలించడానికి వెళ్లగా ముదిరాజ్ కులస్థులు బండారి రమేష్ ఆధ్వర్యంలో ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన గుడి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని కోరుకున్నారు.

# పిల్లల్ని చూడాలంటే నేలపై పేరెంట్స్ కూర్చోవాల్సిందే!

- ⦿ ఎంజెపిలో పేరెంట్స్ కు తప్పని తిప్పలు
- ⦿ గేటు సందుల్లో నుండి చూస్తున్న తల్లిదండ్రులు

మానకొండూర్: ప్రభాతవార్త:





మండల కేంద్రంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను చూసేందుకు వచ్చే తల్లిదండ్రులకు తిప్పలు తప్పడం లేదు. 6వ తరగతి నుండి ఇంటర్ వరకు వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇక్కడి పాఠశాలలో చదువుతున్నారు.ఐతే విద్యార్థులను చూడటానికి వచ్చే పేరెంట్స్ పాఠశాల గేటు వద్ద వేచి ఉంటారు.విద్యార్థులు గేట్ వద్దకు వచ్చి గేటుకు కింద ఉన్న సందులలో నుండి తల్లిదండ్రులకు కనిపించడంతో వారు నేలపై కూర్చొని బయట నుండి మాట్లాడుతుంటారు. ఇది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అలవాటుగా మారింది.ఐతే విద్యార్థులను కలిసేందుకు వచ్చే తల్లిదండ్రులను పాఠశాలలోకి అనుమతించకపోవడంతోనే ఇలాంటి పరిస్థితి ఎదురైవుతోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహంలో ప్రతి నెల రెండో శనివారం మాత్రమే విద్యార్థులను కలవడానికి అనుమతి మాత్రమే ఉందని, మిగతా రోజుల్లో ఎప్పుడు వచ్చినా అనుమతులు ఇవ్వకపోవడంతో పిల్లల తల్లిదండ్రులు గేటు ఎదుట కూర్చొని గేటు సందుల్లో నుండి వారి పిల్లలను చూసి వెళ్ళిపోతున్నామని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. 15 రోజులకు ఒక్కసారైనా తమ పిల్లలను చూడడానికి అధికారులు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.

# దాతృత్వం చాటుకున్న సిఐ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం గంగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన మేడ్చల్ జిల్లాలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న పింగళి మహేందర్ రెడ్డి స్కూల్ బ్యాగ్ లు, ప్యాడ్ లు, వాటర్ బాటిల్, నోట్ బుక్ లు, గొడుగులను అందించాలని తన తండ్రి పింగళి సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ కోమల్ రెడ్డి లకు ఆ వస్తువులను పంపించగా శనివారం వారు విద్యార్థులకు అందజేయడంతో దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యా యురాలు శోభా రాణి, మాజీ ఎంపిటిసి కాసం వీరారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సాయి రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు జయన్న ఫౌండేషన్ చేయూత

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

శనివారం హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో పిల్లల మంచి నీటి సౌకర్యార్థం పైప్ లైన్, కరెంటు మోటార్ సౌకర్యం, పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు, బాలికలకు సానిటరీ నాప్కిన్స్ పంపిణీ కార్యక్రమం జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజం బాగుపడాలంటే విద్య రంగానికి చేతనైన సాయం మనం చేయాలని, అలాంటి సాయం వల్ల మేధావులైన పిల్లలు దేశానికి తయారవుతారని అన్నారు. ఇతర సాయాలు చేసిన అవి తాత్కాలికమే కానీ విద్యారంగానికి చేసే సేవలు భవిష్యత్తుకు పునాదులు వేసినట్లు అవుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు, మధ్య తరగతి వర్గాల వారికి విద్య రంగంలో, వైద్యరంగంలో సేవలను అందించడానికి తాను జయన్న ఫౌండేషన్ స్థాపించినట్లు తెలిపారు. తన శ్రీమతి మాజీ ఎంపిటిసి గుడిపాటి సరిత సైతం పేదలకు సేవ చేయాలనే ఉద్దేశం ఉండడంతో ఇద్దరం కలిసి హుజురాబాద్ మండలంలోని 1250 మందికి ఉచితంగా నేత్ర శస్త్ర చికిత్సలు జరిపించినట్లు తెలిపారు. వృద్ధులైన అనేక మంది కంటిచూపు తక్కువై బాధపడుతున్న వారంతా తమను సంప్రదిస్తే వారికి శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో శస్త్ర చికిత్సలు నిర్వహించి వారి జీవితంలో వెలుగులు నింపినట్లు తెలిపారు. గత ఏడాది పదవ తరగతి చదివి పరీక్షలు రాసే నిరుపేద పిల్లలకు ప్రతి ఒక్కరికి 700 రూపాయలు, పరీక్ష ప్యాడ్లు అందజేసినట్లు తెలిపారు. తమ గ్రామంలోని మాలపల్లిలో ఐదు లక్షల వ్యయంతో మంచి నీటి ప్లాంటును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం



మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుడిపాటి సరిత మాట్లాడుతూ తమకు తోచినంతలో పేదలకు సాయం చేసే ఉద్దేశంతో కందుగుల పాఠశాల విద్యార్థులకు లక్ష రూపాయల వ్యయంతో మంచినీటి సౌకర్యం కోసం పైప్ లైన్ కరెంటు మోటార్ ఇప్పించడమే కాకుండా పాఠశాలలో చదివే 143 మందికి ప్లేట్లు, గ్లాసులు ఉచితంగా అందించినట్లు తెలిపారు. బాలికలకు సానిటరీ నాప్కిన్స్ అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రజాసేవలో తామిద్దరం శక్తి వంచన లేకుండా పాల్గొంటున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య మాట్లాడుతూ... నిరుపేదలకు సేవలు చేయడానికి ముందుకు వచ్చిన జయన్న ఫౌండేషన్ అధినేత జైపాల్ రెడ్డి - సరితలు అభినంద నీయులని అన్నారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి సరిత దంపతులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జనార్దన్ రెడ్డి, నాయకులు ఇమ్మడి దయాకర్, ప్రధానోపాధ్యాయులు సంజీవ రెడ్డి, వీరన్న నాయక్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

# కోట బురుజుల స్థలాల్లో అక్రమ తవ్వకాలు ఆపాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల కోట బురుజులు, వాటి పరిసర ప్రాంతాల స్థలాల్లో అక్రమ రిజిస్ట్రేషన్ లు వెంటనే ఆపాలని, అక్రమ మట్టి కుప్పలు, తవ్వకాలు, ఆధారాల మార్పు, భూఆక్రమణ ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులతో కోరుట్ల ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోట బురుజుల అడుగుభాగంలోని 3 ఎకరాలు 21 గుంటల ప్రభుత్వ భూమిపై కొంతమంది వ్యక్తులు అనుమతులు లేకుండా తవ్వకాలు జరపడం, ఆధారాలను మార్చడం, భూభాగాన్ని ఆక్రమించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, ఈ పనులు చారిత్రక వారసత్వంపై పెద్ద ముప్పు అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం ప్రభుత్వ రక్షణలో ఉండాల్సిన సమయంలో ఇలాంటి అక్రమ చర్యలు జరగటం తీవ్ర విచారకరమన్నారు. కోట బురుజుల పరిసరాల్లో ఎంతటి వారికైనా పర్మిషన్ లేవని ఎవరైనా కాంట్రాక్టర్లు ఎలాంటి పనులు చేయరాదని అక్కడ జరుగుతున్న అక్రమాలను తక్షణమే నిలిపివేయాలని ఆర్డీవోను కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఎల్. జీవాకర్ రెడ్డి స్పందిస్తూ కోట బురుజుల పరిసర ప్రాంతాల్లో ఎవరికి కూడా ఎటువంటి అనుమతులు జారీ చేయలేదని, అక్కడ జరిగే ఏ తవ్వకాలు, ఏ నిర్మాణాలు, ఆక్రమణలకు ప్రయత్నం చేస్తే చట్టపరంగా వెంటనే ఆపాలని, లేదంటే చర్యలు తప్పవని, కోరుట్ల ప్రజలకు న్యాయం జరిగేలా కఠినంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కోట బురుజుల పరిరక్షణ కోసం అఖిలపక్షాలు, ప్రజా సంఘాలు నిరంతర పోరాటం చేస్తామని నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో చెన్న విశ్వనాథం సీపీఐ జిల్లా కార్యదర్శి, పేట భాస్కర్ ప్రజాసంఘాల జేఏసీ అధ్యక్షుడు, మహమ్మద్ ముజాహిద్ సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్‌తుమ్మనపల్లి శ్రీనివాస్, బాబు తెలుగుదేశం పార్టీ అడ్‌హాక్ మెంబర్, పోతని సత్యం, బిఆర్ఎస్ సీనియర్ నాయకులుఎండి. అన్వర్, భూపెల్లి నగేష్. రాస భూమయ్య సుతారి రాములు, మొహమ్మద్ అలీమ్, రాసకొండ పెద్ద దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# కట్లకుంటలో వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్

**మేడిపల్లి, ప్రభాతవార్త :** మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్లకుంటలో జాతీయ హరిత దళం కార్యక్రమం జిల్లా స్థాయి వేస్ట్ టు వెల్త్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. మేడిపల్లి, భీమారం, రాయికల్ , కోరుట్ల, జగిత్యాల మండలాల ఉన్నత పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు , కట్లకుంట పాఠశాల విద్యార్థులు చెత్త నుండి ఉపయోగపడే , వినూత్న ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ ప్రదర్శన లో మొదటి స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెల్గల్ విద్యార్థులు పి. మాన్విత, మానస, రెండవ స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మన్నపేట నందిని, వైష్ణవి, మూడవ స్థానం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి శ్రీకాంత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్లకుంట కు చెందిన అభిజ్ఞ, మాదాసు హర్షిత, కన్సోలేషన్ ప్రైజ్ మేడిపల్లి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు సృజన్, వర్షిత్ లు బహుమతులు పొందారు. ఈ సందర్భంగా జిల్లా సెక్టారియల్ అధికారి రాజేష్ మాట్లాడుతూ వినూత్నంగా ఉన్నాయని పనికిరాని వస్తువంటూ ఏది లేదని మరో రకంగా ఎన్ని రకాలుగా వాడుకోవచ్చో ఈ ప్రదర్శన నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం మండలాల మండల విద్యాధికారులు లక్ష్మీ ౹ నర్సయ్య, మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గల్ఫ్ దీవుల్లో కష్టపడుతున్నా సొంత ఊరుపై మమకారం

**భీమారం, ప్రభాతవార్త :** ఉన్నత విద్యను అభ్యసించినా సొంత గడ్డపై సరైన ఉపాధి దొరకక, అనివార్య కారణాల వల్ల ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన భీమారం ముద్దుబిడ్డలు, తమ మాతృ భూమిపై మమకారాన్ని చాటుకున్నారు. కష్టతరమైన జీవితాన్ని గడుపుతున్నా, తాము చదువుకున్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాదాపు రూ. 20వేలు విరాళంగా ఇచ్చి, పాఠశాల విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. భీమారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కొన్ని అవసరాలు, సమస్యలు ఉన్నాయని గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుగ్గిళ్ల రవి గల్ఫ్ దేశాల్లో ఉన్న యువకుల దృష్టికి తీసుకెళ్లారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన బడికి సాయం చేయాల్సిన బాధ్యత తమదేనని గుర్తించిన గ్రామానికి చెందిన యువకులు, పెద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, బద్ధం వినయ్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఉపాధి వెతుక్కుంటూ దూర దేశం వెళ్లినా, సొంత ఊరును, పాఠశాలను మర్చిపోకుండా, వారి ఆర్థిక స్తోమతకు మించి దాదాపు రూ. 20 వేల నిధులను పాఠశాల అభివృద్ధి కోసం వెచ్చించారు. గుగ్గిళ్ల రవి మాట్లాడుతూ: "ఉన్నత చదువులు చదివినా ఇక్కడ ఉద్యోగాలు దొరకక, గల్ఫ్ దేశాలకు వెళ్లిన మన పిల్లలు, ఊరును మర్చిపోకుండా బడికి సాయం చేయడం మాకెంతో ఆనందాన్ని ఇచ్చింది. వారి మనసు గొప్పది" అని ప్రశంసించారు.





# హుజురాబాద్ మండల సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా హుజురాబాద్ మండలంలోని 20 గ్రామాల సర్పంచుల రిజర్వేషన్ల వివరాలను అధికారులు ప్రకటించారు. మొత్తం 20 గ్రామాలలో ఎస్సీలకు నాలుగు, బిసిలకు 6, జనరల్ కు 10 గ్రామాలు కేటాయించారు. ఎస్సీలకు కేటాయించిన గ్రామాలు అంబేద్కర్ నగర్, చెల్పూర్(మహిళా), కనుకుల గిద్ద(మహిళా), సింగాపూర్, బిసిలకు కేటాయించిన గ్రామాలు బొత్తలపల్లి, ధర్మరాజు పల్లి (మహిళా), జూపాక(మహిళా), కందుగుల, పెద్ద పాపయ్యపల్లి, పోతిరెడ్డి పేట (మహిళా), జనరల్ కు కేటాయించిన గ్రామాలు చిన్న పాపయ్యపల్లి, కాట్రపల్లి(మహిళా), మాందాడి పల్లి(మహిళా), రాజపల్లి, రాంపూర్(మహిళా), రంగాపూర్ (మహిళా), శాలపల్లి-ఇందిరానగర్, సిర్సపల్లి, తుమ్మన పల్లి (మహిళా), వెంకట్రావుపల్లి గ్రామాలు ఉన్నాయి.

# బడి బయట ఉన్న పిల్లలకై సర్వే

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణంలోని పలు వీధుల్లో శనివారం బడి బయట ఉన్న పిల్లల సర్వేను విద్యాశాఖ ఆధ్వర్యంలో సిఆర్పీలు చేపట్టారు. పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లో ఉండే పిల్లల వివరాలను సేకరించారు. ప్రభుత్వం సూచనల మేరకు ఈనెల 20 నుండి 30 వరకు సర్వే నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు సర్వే వివరాలను ఎంఈఓ ద్వారా విద్యాశాఖకు సిఆర్పీలు తెలియజేస్తున్నారు. పాఠశాల వయస్సు ఉండే పిల్లలు ఎవరిని ఇంట్లో చదువుకు దూరం చేయరాదని, చదువుకోవడం వల్ల వారి భవిష్యత్తు బాగుంటుందని సిఆర్పీలు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు రంగు దామోదర చారి, గూండా రాజిరెడ్డి, రవిబాబు, అమరేందర్, సుధామన్ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలి

-- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్ల భాస్కర్



**కమలాపూర్, ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం శనివారం నుండి అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాట్ల భాస్కర్ డిమాండ్ చేశారు. కమలాపూర్ మండల కేంద్రంలో నాలుగు లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్ల భాస్కర్ మాట్లాడుతూ... నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, ఉద్యోగ భద్రత లాంటి హక్కులు లేకుండా యజమానులకు కార్మికులను కట్టు బానిసల్లాగా మార్చే విధానాలను ప్రధాని మోడీ తీసుకొస్తున్నాడని ఆయన మండిపడ్డారు. మోడీ బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు పాల్పడుతుందని, దీనికి వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది వెంగళ తిరుపతి, పుల్ల సాంబయ్య, పుల్ల రమాదేవి, పుల్ల గీత, వేల్పుల సునిత, శనిగరపు స్వరూప, జన్ను సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,**

*బీబీనగర్, నవంబర్ 22 ప్రభాతవార్త:*

సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని మగ్దంపల్లి, గొల్లగూడెం, రావి పహాడ్, రావి పహాడ్ తండా, మాదారం గ్రామాలలో శనివారం వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడు లేని విధంగా గ్రామాలలో అత్యధిక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సహాయంతో గ్రామాలలో హెచ్ఎండిఏ నిధులతో ఈ ప్రభుత్వంలో లేని విధంగా అధిక నిధులు పెట్టి గ్రామాల అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం తినలేక పోయే వారమని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజలకు సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. టిఆర్ఎస్ ఆయంలో 10 సంవత్సరాలలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వలేకపోయిందని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. మొదటి విడతలో ఇల్లు రానివారికి రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో భునాదిగాని కాలువ అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు.



రైతులకు ఇబ్బంది లేకుండా, క్రాప్ హాలిడే లేకుండా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. బొల్లెపల్లి కాలువ నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఈనెల 24వ తేదీ నుండి నియోజకవర్గంలో మహిళలకు గతంలో ఇచ్చిన చీరల మాదిరిగా కాకుండా నాణ్యమైన చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలన్నదే తమ లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని తెలిపారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో కుటుంబ పాలన సాగిందని, దోచుకో దాచుకో అన్న విధంగా సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై.శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గోలి పింగల్ రెడ్డి, పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, గడ్డం బాల్ రెడ్డి, గడ్డం బాలకృష్ణ గౌడ్, జిట్టా మహేందర్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, దూడల మధు గౌడ్, మందడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో రాజకీయ వివక్షత తగదు

**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

*రామన్నపేట, నవంబర్ 22 ప్రభాతవార్త*

ధాన్యం కొనుగోళ్లలో మిల్లు యాజమాన్యాలు రాజకీయ ఒత్తిళ్లతో వివక్షత చూపడం తగదని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన ఇంద్రపాలనగరం గ్రామవాసి మందడి సాగర్ రెడ్డి పండించిన పంటను కాంటాను వేసి మిల్లుకు పంపించిగా వారు తిప్పి పంపించడం పట్ల శనివారం ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీకి చెందిన మందడి సాగర్ రెడ్డి పండించిన వడ్లను మిల్లు యాజమాన్యం వడ్లు కచ్చితంగా దించుకోవాల్సిందేనని ఆయన పట్టుబట్టారు. నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉన్న వడ్లు ఎందుకు దించుకోవడంలేదని ప్రశ్నించగా మిల్లు యాజమాని పైనుండి ఒత్తిడి ఉందని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకుల పంటను తీసుకోవద్దని తనకు ఆదేశించినట్టు ఆయన సమాధానం ఇవ్వడంపై చిరుమర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ అలాగే సివిల్ సప్లై



డిస్ట్రిక్ట్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లతో వివక్షకు పాల్పడినా, రైతుల పంటల స్వీకరణలో ఆటంకాలు సృష్టించడం ఎట్టి పరిస్థితిలో సహించబోమని ఆయన హెచ్చరించారు. సదరు రైతు పండించిన పంటను రెండు గంటలలో దించుకోకపోతే బి.ఆర్.ఎస్ పార్టీ నేతృత్వంలో కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి భువనగిరి కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రైతు పండించిన ప్రతి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

**..జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

*వలిగొండ నవంబర్ 22 ప్రభాత వార్త:*



రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులు తమ ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్మి మోసపోవద్దని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతులు కొంత ఇబ్బంది పడ్డారని ప్రస్తుతం పరిస్థితి చక్కబడిందని మిల్లర్లు వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని సూచించడం జరిగిందని అన్నారు. ధాన్యం తరలించేందుకు అవసరమైన లారీలను వెంటనే ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది. ఇప్పటివరకు 1,20,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, రైతుల ఖాతాలలో 80 కోట్లు రూపాయలు జమ చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు పడుతున్నాయని అన్నారు. టాబ్ ఎంట్రీ పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని సూచించడం జరిగింది. పత్తి కొనుగోలు విషయంలో కొత్త విధానంలో స్లాట్ బుకింగ్ ఉన్నందున రైతులు అవగాహన చేసుకోవాలని మాయిశ్చరైజే చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే ఆలస్యం జరగదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ, మండల వ్యవసాయ అధికారిని అంజనీదేవి, ఎంఆర్ఐ కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు ఉచిత వైద్యం అందించడమే లక్ష్యం

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే కుంభం**

*బీబీనగర్, నవంబర్ 23 ప్రభాతవార్త*



:పేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని, ప్రజలు ప్రభుత్వ వైద్య వనరులపై నమ్మకం పెంపొందించుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.1.56 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని శనివారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. పిహెచ్‌సీ భవణం ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని రేపటి నుండి వైద్య సేవలు కొత్త భవణంలో కొనసాగుతాయన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు కాకుండా ప్రభుత్వ దవాఖానలను ఉపయోగించుకోవాలని, ప్రజలు ప్రభుత్వ వైద్య వనరులపై నమ్మకం పెంపొందించుకోవాలన్నారు. అర్హులైన అత్యాధునిక వైద్యులు పిహెచ్‌సిలో అందుభాటులో ఉంటారని తెలిపారు. ప్రైవేటు దవాఖానలో చేసే వైద్యమే ఇక్కడ కూడా చేస్తారని ప్రజలు ప్రభుత్వ దవాఖానలలో వైద్య సేవలు పొందాలన్నారు. రోగులకు చికిత్సలో అంతరాయం లేకుండా వైద్యులు సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జడ్పీ సిఈఓ శోభారాణి, డిఎంహెచ్ఓ జిల్లా గ్రంథాలయ చైర్మన్ చిస్తీ, ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, నాయకులు గోలి పింగళ్‌రెడ్డి, పొటోళ్ళ శ్యామ్‌గౌడ్, గోలి నరేందర్‌రెడ్డి, సురకంటి సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

*వీణవంక, ప్రభాత వార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహిళల కోసం ఇందిరమ్మ పేరుతో తయారు చేయించిన చీరలను వీణవంక మండల పరిధిలోని 26 గ్రామాలోని 2680 స్వశక్తి మహిళలకు ఐకెపి ఆధ్వర్యంలో శనివారం పంచాయితీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది, గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. కాగా వీణవంక మండలంలోని ఎలబాక, ఘన్ముకుల, వల్భాపూర్, వీణవంక మండల కేంద్రంలో మార్కెట్ డైరెక్టర్ లు నల్లగొని సతీష్, మాదాసు సునీల్, శ్రీపతి రెడ్డి, రషీద్ లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహకారంతో అంత్యక్రియలు

*చొప్పదండి ప్రభాతవార్త,*



మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన బండారి శంకర్ అనారోగ్యంతో మృతిచెందగా అంత్యక్రియలకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో పలువురు గ్రామస్తులు ముందుకు వచ్చి అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకు గ్రామానికి చెందిన గన్ను నరసింహారెడ్డి 1000 రాములు కట్టే కోల తార లక్ష్మణ్ 1000 కట్ట కుల వెంకటేష్ 5000 కడారి అంజయ్య 500 కడారి లింగయ్య 500 అలిశెట్టి ఇస్తారయ్య 2000 బండారి సమత సౌందర్య 2000 కోడూరి మహేష్ 1000 కడారి మల్లయ్య 1000 సంధ వేణు కుమార్ 1000 దుర్గం రాములు 1000 ఈసారి రమేష్ వెయ్యి ఆర్థిక చేయూతను అందించి అంత్యక్రియలకు సహకరించారు మృతుడు గతంలో పలు పత్రికలలో పాత్రికేయునిగా విధులు నిర్వర్తించారు ఈ సందర్భంగా చొప్పదండి పాత్రికేయులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపి దిగ్భ్రాంతని ప్రకటించారు మాజీ ఎంపిటిసి కట్టేకోల లక్ష్మణ్ తార మాట్లాడుతూ పలువురు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు

## గ్రామాలలో వార్డుల రిజర్వేషన్లు ఖరారు



**చొప్పదండి ప్రభాతవార్త,** రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావడంతో ఉన్నతాధికారుల ఆదేశం మేరకు చొప్పదండి మండలంలోని అన్ని గ్రామాలలోని వార్డుల రిజర్వేషన్లను శనివారం ఖరారు చేశారు ఈ మేరకు అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఎంపీడీవో వేణుగోపాలరావు ఎంపీఓ రాజగోపాల్ రెడ్డి లు రిజర్వేషన్లను ఖరారు చేశారు కొన్ని స్థానాలలో డ్రా పద్ధతిన రిజర్వేషన్లను ఎన్నిక చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మాజీ సర్పంచ్ కొత్తూరు శంకర్ నాయకులు బండారి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థికి ఏకాగ్రతతో విజయం తథ్యం.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ప్రతి విద్యారీ ఏకాగ్రతతో విజయం సాధించవచ్చని సైకాలజిస్ట్ రాజరత్నాకర్ అన్నారు. మండలంలోనివెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10 తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాజారాం ట్రస్టు చైర్మన్ సైకాలజిస్ట్ డాక్టర్ జి రాజరత్నాకర్ ఏకాగ్రత పెంపొందించు కోవడం ఎలా, జ్ఞాపక శక్తి పెంపొందించుకుంటు విజయాన్ని స్వంతం చేసుకునే నైపుణ్యాన్ని ,శిక్షణ ను శనివారం అందించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకుంటు, ఆనందంగా విజయ పథంలో ముందుకు సాగాలని, విద్యార్థిని విద్యార్థుల సక్సెస్ కుటుంబానికి, దేశానికి అద్భుతంగా వుపయోగ పడాలని ఆయన తెలియజేశారు. ట్రస్టు కోశాధికారి లావణ్య విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు ,పరీక్ష అట్టలు వితరణ చేయగా.. రాజారాం ట్రస్టు ద్వారా ప్రతి సంవత్సరం ఇటువంటి కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాటశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, రాజారామ్, జగదీశ్వర్ ,రజిత, చంద్రయ్య, కవిత, సరస్వతి, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.